

Factory : Devapur : P.O. Devapur Cement Works - 504218 Via-Mancherial (S.C. Rly)
Dist. Mancherial, Telangana, India, Ph: 08736-240709, Fax: 08736-240522 E-mail: devapur@orientcement.com
Factory : Nasheerabad : Nasheerabad, Dist. Jalgaon, Maharashtra, India, Tel: 0257-2356289, Fax: 0257-2356290
E-mail: jalgaon.cgu@orientcement.com
Operations : Hyderabad : 5-9-22/57/D, 2nd and 3rd Floor, G P Birla Centre, Adarsh Nagar,
Hyderabad, Telangana - 500063. Board Number+91-40-23688600 E-mail: info@orientcement.com



ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మంచిర్యాల

16

సోమవారం 1 జనవరి 2018

కొత్త సంవత్సరంలో
కొంగొత్త ఆశలు...

- ఉపాధిపై నిరుద్యోగుల గురి
- డబుల్ బెడ్ రూం ఇళ్లపై పేదల కోటి ఆశలు
- వేతన సవరణకు ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూపు
- పదవులపై రాజకీయ నేతల్లో సమీకరణాలు
- అంబరాన్నంటిన న్యూ ఇయర్ వేడుకలు

"కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగిడుతున్నాం... జిల్లాలో గడిచిన యేడాది ఎన్నో తీపి, చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. మంచిర్యాల ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామన్న హామీ నెరవేరలేదు. నూతన సంవత్సరంలో అయినా అభివృద్ధి పనుల్లో వేగం పుంజుకోవాలని జిల్లావాసులు కోరుకుంటున్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాలపై నిరుద్యోగులు ఆశలు పెట్టుకున్నారు. నామినేటెడ్ పోస్టులపై పలువురు నాయకులు గురి పెట్టారు. కొత్త సంవత్సరంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటూ హ్యాపీ న్యూ ఇయర్..."

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

12



క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

- గెలుపు, ఓటములు సహజం
- 13వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ జీవీఎస్ మూర్తి

16



పోలీస్ బెటాలియన్‌లో షాట్‌పుట్ క్రీడలను ప్రారంభిస్తున్న కమాండెంట్ జీవీఎస్ మూర్తి

ప్రాణాన్ని బలిగొన్న
పంట నష్టం

- కౌలు రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం
- భార్య మృతి, భర్త పరిస్థితి విషమం

6

అనుమానమే పెనుభూతమై...

- భార్య, కొడుకు గొంతు కోసి చంపిన కసాయి
- మద్యం మత్తులో ఘాతుకం
- నస్పూర్ పట్టణంలోని విద్యానగర్‌లో ఘటన

◆ నస్పూర్

6



బాలమ్మ(ఫైల్)



వివేక్(ఫైల్)



రోదిస్తున్న కుటుంబ సభ్యులు

(Dwaraka) https://t.me/telugudailynews


రాయల్ ఇన్‌ఫిల్డ్ థండర్‌బర్డ్

బైక్‌లపై కుర్రకారు క్రేజ్..

» లక్షలు పెట్టి కొంటున్న యువత
» స్టేటస్ సింబల్‌గా మారిన విదేశీ, స్వదేశీ బైకులు

కాగజ్‌నగర్ టౌన్: రోజుకో కొత్త రకం బైక్ మార్కెట్లోకి విడుదలవుతోంది. యువకులు రేటు ఎంతైనా చూడకుండా బైక్‌లను కొనుగోలు చేసి రయ్..రయ్..మంటూ షికారు చేస్తున్నారు. కాలేజికి వెళ్లే కుర్రకారు మొదలుకొని మధ్యవయస్కుల వరకు స్టయిలిష్ బైకులపై మోజు చూపిస్తున్నారు. అధునాతన విదేశీ, స్వదేశీ మోటార్ సైకిళ్లపై సవారీ చేసేందుకు యువత ఉవ్విళ్లూరుతున్నారు. ధర ఎంతైనా సరే.. ఎలాగోలా తల్లిదండ్రులను ఒప్పించి కొనుగోలు చేస్తున్నారు. ఇందు కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. ఒక్కో బైక్ ఖరీదు వాటి సీసీపై ఆధారపడి ఉంటుంది. కొందరు యువకులు ఈ ఖరీదైన బైక్‌లపై షికారు చేయడం స్టేటస్ సింబల్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న కొని ఖరీదైన బైక్‌ల ధరలు, వాటి విశేషాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

కేటీఎం డ్యూక్..

కేటీఎం డ్యూక్ అనే విదేశీ బైక్ ప్రస్తుతం మార్కెట్‌లో అత్యంత ఆధునికంగా కనబడుతోంది. డ్యూక్ 200 సీసీ నుంచి 250 సీసీ వరకు మార్కెట్లో లభిస్తోంది. దీని ధర రూ. 1.40 లక్షల పైమాటే. కేటీఎం డ్యూక్-200 యువత కోసం ప్రత్యేకంగా తయారుచేసింది. అత్యంత స్టైలిష్‌గా ఉన్న ఈ బైక్‌పై యువకులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు.

రాయల్ ఎన్‌ఫీల్డ్..

ఒకప్పుడు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ అంటే ప్రత్యేకంగా హోదా కలవారో లేదా హెవీ పర్సనాలిటీ ఉన్నవారో నడిపేవారు. కానీ ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాలు లేటెస్ట్‌గా ఉండడంతో వీటిని కొనుగోలు చేసేందుకు యువకులతో పాటు, మధ్య వయస్కులు, ప్రత్యేకించి హుందాతనంగా కనిపించాలని కోరుకునే వారు ఎక్కువగా వాడుతున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇంటి ముందు ఉంటే రాజసం ఉట్టి పడుతుందని కొనుగోలుదారులు భావిస్తున్నారు. బుల్లెట్ బండి స్టేటస్ సింబల్‌కు మారుపేరుగా నిలుస్తోంది. ఈ రాయల్ ఎన్‌ఫీల్డ్‌లో ప్రత్యేకించి ఐదు మోడల్స్‌లో లభిస్తుండగా, ఎక్కువగా క్లాసిక్, థండర్ బర్డ్‌లపై ఎక్కువ క్రేజ్ కనబడుతోంది. సీటింగ్ కెపాసిటీ ప్రకారం బుల్లెట్ 500, లేదా హిమాలయాన్‌ను ఉద్యోగులు తదితరులు ప్రాధాన్యమిస్తున్నారు. వీటిలో 350 సీసీ నుంచి 500 సీసీ వరకు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వీటి విలువ రూ. 1.3 లక్షల నుంచి 2.17 లక్షలు ఉంది.


జిక్సర్‌పై ఉన్న యువకుడు


బైక్‌ను కొనుగోలు చేసిన యువకుడు


అధునాతన కేటీఎం డ్యూక్ బైక్

బీఎండబ్ల్యూ బైక్

యూత్ ట్రెండ్‌గా మారుతున్న మరో సరికొత్త బైక్ బీఎం డబ్ల్యూ 310-ఆర్. బీఎండబ్ల్యూ-టీవీఎస్ జాయింట్‌గా ఏరడ్డాక మార్కెట్లోకి ప్రత్యేకంగా ప్రవేశించిన ఈబైక్ ప్రస్తుతం అత్యంత స్టైలిష్‌గా ఉండి యువత హృదయాలను కొల్లగొడుతోంది. అద్భుతంగా ఉన్న బీఎండబ్ల్యూ పనితీరుతో యువకులు ఆసక్తి చూపుతున్నారు. ఖరీదు రూ. 2.25 లక్షలు.

టీవీఎస్ అకుల..

టీవీఎస్ అకుల అంటే... యమ క్రేజీగా తయారైంది. ఈ టీవీఎస్ అకుల-320 బైక్ రేసింగ్ కాన్సెప్ట్‌లో డిజైన్ చేయబడిందని అంటున్నారు. దీని కోసం యువకులు పోటీపడి కొనుగోలు చేస్తున్నారు. ఈ మధ్యనే మార్కెట్లోకి ప్రవేశించింది. దీని విలువ రూ. 2 లక్షల వరకు ఉంది.

యమహా ఎంటీవో-7

ఈ బైక్ యూత్ చేతుల్లో ఎక్కువగా కనిపిస్తోంది. పెద్ద పట్టణాల్లో రోడ్లపై ఈ బైక్ నడిపితే ఆ థ్రిల్లే వేరని యువకులు చెబుతున్నారు. 689 సీసీ ఇన్‌లైన్, రెండు సిలిండర్లు, 9000 ఆర్‌పీఎం పవర్ కలిగిన ఈ యమహా ఎంటీవో-7ను అందురు సులువుగా నడిపించవచ్చని యువకులు చెబుతున్నారు. దీని ఖరీదు కూడా రూ.1.2 లక్షలు. ధర కూడా తక్కువగా ఉండడంతో యువకులు దీన్ని ఇష్టపడుతున్నారు.

ఇటీవలనే కొనుగోలు చేశాను..



ఇటీవలే కేటీఎం డ్యూక్ కొనుగోలు చేశాను. అత్యంత సీసీ ఇంజన్ కెపాసిటీతో పాటు రేసింగ్ బైక్‌ను తలపించే ఈ కేటీఎం బైక్ అంటే నాకు చాలా ఇష్టం. రూ.1.75లక్షలతో ఈ బైక్‌ను అత్యంత ఇష్టంగా కొనుగోలు చేశాను. కాగజ్‌నగర్‌లో కేవలం ఒకే ఒక్క కేటీఎం డ్యూక్ బైక్ ఉంది. దీనిపై సవారీ చేస్తే థ్రిల్లింగ్ ఉండడంతో పాటు అత్యంత సౌకర్యవంతంగానూ ఉంటుంది.

-షాబాజ్, కాగజ్‌నగర్

ఈ-రీడింగ్‌పై యువత దృష్టి

» అంతర్జాలమే గ్రంథాలయం
» పోటీ పరీక్షలకు ఉన్న చోటే సమాచారం
» సులభతరమైన విషయ సేకరణ


అంతర్జాలంలో సమాచారం వెతుకుతున్న యువకుడు

బజార్‌హత్నూర్, డిసెంబరు 30: ఉద్యోగాలకు ప్రకటనలు రావడంతో యువత పోటీ పరీక్షల కోసం కసరత్తు మొదలు పెట్టింది. గతంలో పుస్తకాలతో కుస్తి పట్టిన యువత ఇప్పుడు అంతర్జాలాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నది. ప్రస్థుతం ఈ-రీడింగ్‌కు ఆదరణ పెరుగుతోంది. విద్యకు సంబంధించిన ఏ సమాచారం కావాలన్నా కంప్యూటర్లు, చరవాణిలోను అంతర్జాలం ద్వారా అందు బాటులో ఉంటుంది. గతంలో విద్యార్థులు గ్రంథాలయంలో గంటల తరబడి గడిపేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. యువతరానికి అంతర్జాలమే ఓ గ్రంథాలయం అయిపోయింది. జిల్లాలో యువత అంతర్జాలం వినియోగిస్తున్న తీరుపై కథనం...

ఆదిలాబాద్ జిల్లాలో కేంద్ర గ్రంథాలయంతో కలిపి మొత్తం 83 గ్రంథాలయాలు ఉన్నాయి. ప్రస్తుతం పోటీ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు మండల కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో తమకు కావాల్సిన సమాచారాన్ని సేకరించడం కష్టతరం అవుతోంది. దీంతో వారికి అంతర్జాలం గ్రంథాలయంగా ఎంతగానో ఉపయోగపడుతుంది. చరవాణిలో అంతర్జాలం అందుబాటులో ఉండడంతో ఉన్న చోటనే కావాల్సిన సమాచారాన్ని తెలుసుకుంటున్నారు.

యువత ఆసక్తి..

ఆదిలాబాద్, నిర్మల్, కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల నాలుగు జిల్లాల్లో 28 లక్షల జ నాభా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 17-39 సంవత్సరాల మధ్య గల వారు 9,87,356 మంది ఉన్నారు. వీరిలో 30శాతం మంది అంతర్జాల గ్రంథాలయంపై ఆధారపడ్డారని అంచనా. స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్లలో అంతర్జాలం ద్వారా విలువైన సమాచారాన్ని ఉన్న చోటనే పొందగల్గుతున్నారు. అంతర్జాలంలో సేకరించిన సమాచారాన్ని పుస్తకాల్లో అంశాల వారీగా నమోదు చేసుకుంటూ చదువుకుంటున్నారు. అంతర్జాలంలో విలువైన సమాచారం కోసం నిరంతరం యువత అన్వేషణ కొనసాగుతుంది. ఆధునిక పుస్తకాలు, చరిత్ర, తెలంగాణ ఆర్థిక, ఉద్యమ నేపథ్యం తదితర అంశాలు లభిస్తున్నాయని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారు చెబుతున్నారు. వివిధ పత్రికలు అంతర్జాలంలో ప్రత్యేక పత్రాలను అందుబాటులో ఉంచుతున్నాయి. ఉద్యోగ ప్రకటనలు, ఇతర సమాచారాన్ని విద్యార్థులు తెలుసుకుంటున్నారు.


అంతర్జాలంలో సమాచారం వెతుకుతున్న యువకులు

యాప్స్‌తో సౌలభ్యం

చరవాణి యాప్స్ అంతర్జాలం ద్వారా ఈ-రీడింగ్‌కు ఆదరణ పెరుగుతోంది. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్లతో అరచేతిలో సమస్త సమాచారాన్ని తెలుసుకుంటున్నారు.

- ఈ బుక్ రీడింగ్ యాప్
- కోబో రీడింగ్ యాప్
- అల్డికో యాప్
- మెగా రీడింగ్ యాప్
- అండ్రాయిడ్ రీడింగ్ యాప్
- ఇంగ్లీష్ లర్నింగ్ యాప్
- తెలుగు సమాచారం యాప్

వెబ్‌సైట్లు

- ఆన్‌లైన్ బుక్స్.కామ్
- మీనవ చైతన్యం. బ్లాగ్‌స్పాట్. కామ్
- జగ్రాన్‌జోష్.కామ్
- యువర్‌ఎగ్జామ్ సిలబస్.ఇన్
- ఆన్‌లైన్ బుక్స్.కామ్
- తెలంగాణ ఎకానమి.కామ్

ఉన్న చోటే సమాచారం



రోజు రెండున్నర గంటల పాటు అంతర్జాలంలో సమాచారం కోసం సమయం కేటాయిస్తా. పోటీ పరీక్షలకు కావాల్సిన విలువైన సమాచారం అంతర్జాలం నుంచే పొందుతున్నా. గతంలో విషయ సమాచారం కోసం గ్రంథాలయానికి వెళ్లేవారం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కంప్యూటర్, చరవాణిల్లో అంతర్జాలాన్ని ఉపయోగించి గ్రూప్-1, 2 సిలబస్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుంటున్నాం.

- అంగశ్రీకాంత్, బజార్‌హత్నూర్

రోజువారీగా నూతన సమాచారం



గతంలో ఏదైనా సమాచారం కావాలంటే గంటల తరబడి గ్రంథాలయంలో సమాయాన్ని వెచ్చించేవారం. ప్రస్తుతం అంతర్జాలమే సమస్తమైంది. ఏసమాచారం కావాలన్నా అంతర్జాలం చరవాణి ద్వారా లభిస్తోంది. పుస్తకాల్లో, పోటీ పరీక్షలకు సంబంధించి పూర్తి సమాచారం ఉండడం లేదు. అంతర్జాలంలో రోజువారీగా నూతన సమాచారం ఉంటుంది. అంతర్జాలాన్ని ఉపయోగించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా.

- కొంగర్ల రాజేశ్వర్, ఇచ్చోడ


(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

అత్యధిక పీఎల్‌ఎఫ్‌తో ఎస్‌టీపీపీ రికార్డు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: మంచిర్యాల జిల్లా జైపూర్‌లో గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ డిసెంబర్ నెలలో అత్యధికంగా 99.5 శాతం స్టేషన్ పీఎల్‌ఎఫ్ సాధించి సరికొత్త రికార్డుతో నెలకొల్పింది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో 25 అత్యుత్తమ థర్మల్ విధ్యుత్ కేంద్రాల జాబితాలో 99 శాతం సగటు పీఎల్‌ఎఫ్‌తో 4వ స్థానంలో నిలవడం గమనార్హం. గతంలో కూడా అత్యుత్తమ పీఎల్‌ఎఫ్‌తో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం జాతీయ స్థాయిలో మంచి స్థానాలు సాధించింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు ఈ ఆర్థిక సంవత్సరంలో ఎంపిక చేసిన 25 అత్యుత్తమ థర్మల్ విద్యుత్ కేంద్రాలతో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నవంబర్‌లో 89.01 శాతం పీఎల్‌ఎఫ్‌తో 7వ స్థానం, అక్టోబర్ వరకు 88.83 శాతం పీఎల్‌ఎఫ్‌తో 6వ స్థానం సాధించింది.



































పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

నస్పూర్, డిసెంబర్ 31: నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో గాలి కుంటు వ్యాధి నివారణ కోరకు 759 పశువులకు టీకాలను వేశారు. పశువులను పరీక్షించి 102 ఆవులకు, 657 గెదెలకు టీకాలను వేశారు. రాష్ట్ర ప్రభుత్వం పశు సంతతిని మరింతా పెంచాలనే ఉద్దేశ్యంతో సకాలంలో పశు వైద్యులు వాటికి చికిత్సలు చేయాలని ఆదేశించిన మేరకు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి తిరుపతి, తీగల్‌పహాడ్ గ్రామ సర్పంచు తేలేటి కిష్టయ్య, ఎంపీటీసీ అశోక్ పాల్గొన్నారు.

నూతనోత్సాహం..

- మిన్నంటిన సంబరాలు
- స్పెషల్ ఆఫర్స్‌తో ఆకట్టుకుంటున్న వ్యాపారులు
- కళాశాలల్లో విద్యార్థుల ఆట, పాటలు

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 31 : జిల్లా వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి నుంచే నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రజలు గ్రీటింగ్స్, వాట్సాప్, ఫేస్‌బుక్‌ల ద్వారా బంధువులు, స్నేహితులు సన్నిహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకొని ఆనందోత్సవాలను పంచుకుంటున్నారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసుకొని స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. 2017కు ఘనంగా వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం చెప్పారు. ఆదివారం మధ్యాహ్నం నుంచే జిల్లాలో కొత్త సంవత్సరం వేడుకల సందడి కనిపించింది. విద్యార్థులు, యువత కేరింతల నడుమ అర్ధరాత్రి వరకు న్యూఇయర్ వేడుకలు మిన్నంటాయి. అన్ని వర్గాల ప్రజలు సంబరాల్లో మునిగి తేలారు. పలు విద్యాసంస్థల్లో పెద్దఎత్తున వేడుకలు జరుపుకున్నారు. వసతి గృహాల్లో సైతం విద్యార్థులు కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర ఉత్సాహం వెల్లివిరిసింది. స్పెషల్ ఆఫర్లతో జిల్లా అంతట కేకుల అమ్మకాలు జోరుగా సాగాయి. చాలా చోట్లలో కేకులను అందంగా తయారు చేసి అమ్మకానికి పెట్టడంతో వాటిని కొనుగోలు చేసేందుకు పలువురు ఉత్సాహం చూపారు. యువకులు బైక్‌లపై తిరుగుతూ వేడుకలు జరుపుకున్నారు.



కేక్‌కట్ చేస్తున్న విద్యార్థినిలు

● పోలీసుల ముందు జాగ్రత్త చర్యలు..

నూతన సంవత్సర వేడుకలు శృతి మించకుండా పోలీసులు నూతన సంవత్సర వేడుకలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రామగుండం పోలీస్ కమీషనర్ విక్రమ్ జిత్ దుగ్గల్ శనివారం మందుబాబులపై కఠినంగా వ్యవహరించాలని ఉత్తర్వులు జారీ చేశారు. 31 సాయంత్రం 8గంటల నుంచి 1వ తేదీ ఉదయం 5గంటల వరకు డ్రంకెన్ డ్రైవ్ కేసులు బుక్ చేస్తామని తెలిపారు. పోలీసులు ఆదివారం రాత్రి బ్రీత్‌ఎనలైజర్స్‌తో తనిఖీలు చేపట్టారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమయ్యే వారిని, అతి వేగంగా వాహనాలు నడిపే వారిని ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, లేదా అంతకంటే ఎక్కువ మందితో వెళ్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో యువతలో కాస్త దూకుడు తగ్గింది.

● గురుకుల పాఠశాలలో..

శ్రీరాంపూర్: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు దేశ భవితకు పునాదులని, దేశానికి మార్గదర్శకంగా నిలువాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ బాపు, సిబ్బంది పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

● మటన్, వైన్స్ దుకాణాల వద్ద బారులు..

దండేపల్లి : 2017 సంవత్సారానికి వీడ్కోలు పలుకుతూ 2018 కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికేందుకుగాను దండేపల్లి మండలంలోని పలువురు ఆదివారం డిసెంబర్ 31 రాత్రి విందు చేసుకున్నారు. దీంతో ఉదయం దండేపల్లి మండల కేంద్రంతో పాటు మ్యాదరిపేట, తాళ్లపేట, ముత్యంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన మటన్, చికెన్ సెంటర్ల వద్ద మాంసం కొనుగోలు చేసేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు బారులు తీరారు.

నిరుపేద కుటుంబానికి సరకుల పంపిణీ



నిత్యావసర వస్తువులు అందజేస్తున్న దృశ్యం

దండేపల్లి డిసెంబర్ 31: దండేపల్లి సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో దండేపల్లి గ్రామానికి చెందిన బండారి వసంత అనే నిరుపేద కుటుంబానికి మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన గోలి రాము, లక్ష్మణ్ అనే సోదరులు జన్మదినం సందర్భంగా పేదకుటుంబానికి చేయూత ఇచ్చి అదుకున్నారు. నెలకు సరిపోయే నిత్యావసర సరకులైన బియ్యం, నూనే, పప్పులు, ఉప్పు, చక్కెర, చాయపతి, తదితర నిత్యావసరతో కూడిన అమృతకలశంను ఆదివారం పేద కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా సత్యసాయి భజన మండలి కన్వీనర్ రాపర్తి రాజన్న మాట్లాడుతూ గ్రామంలో పేదకుటుంబాలకు, అనాథలకు దాతల సహాకారంతో నెలనెలా నిత్యావసర వస్తువులను అందజేస్తున్నామన్నారు. దాతలు ఎవరైన మాకు సహాకరిస్తే మరింత పేదలు, అనాథలకు సరుకులను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి సభ్యులు మల్లూరి వినోద్‌కుమార్, పసుపునూటి సత్యం,సాయిరాం, గుడికందుల లచ్చన్న, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

టీఆర్ఎస్‌బీవీ నియోజక వర్గ కార్యదర్శిగా సురేశ్

నస్పూర్, డిసెంబర్ 31: తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం మంచిర్యాల నియోజక వర్గం కార్యదర్శిగా నస్పూర్ మండలం తీగల్‌పహాడ్‌లోని అల్లూరి సీతారామరాజు నగర్‌కు చెందిన చుంచు సురేశ్‌ను నియమించారు. నియామక పత్రాన్ని ఎమ్మెల్యే దివాకర్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నందుకు పార్టీ, విద్యార్థి విభాగంలో కీలకంగా పాల్గొని పార్టీ సభ్యత్వ నమోదుకు శాయశక్తుల కృషి చేసినందుకు గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా సురేశ్ పేర్కొన్నారు. ఎంతో నమ్మకంతో పదవిని ఇచ్చారని పార్టీ ఉన్నతికి తన వంతుగా పాటుపడుతానని తెలిపారు.

జన్నారం ఎస్సైగా తహసినోద్దీన్

జన్నారం, డిసెంబర్ 31 : జన్నారం మండల ఎస్సైగా తహసినోద్దీన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కొలాంగూడలో జరిగిన ఉద్రిక్తల నేపథ్యంలో జన్నారం ఎస్సైగా విధులు నిర్వహించిన రమేష్‌గౌడ్‌ను బదిలీ చేసి ఆ స్థానంలో తహసినోద్దీన్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

చిలుక నర్సప్ప గురూజీకి సన్మానం



నర్సప్పను సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు

శ్రీరాంపూర్, డిసెంబరు 31: మహర్షి పద్మశాలి సంఘం అధ్యక్షుడు జక్కని రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరాంపూర్‌లో పద్మకులరత్న చిలుక నర్సప్పను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ శ్రీ మార్కండేయ స్వామి లాధారణ దీక్షా గురుస్వామి, మార్గదర్శకులు చిలుక నర్సప్ప మాట్లాడుతూ శ్రీ మార్కండేయస్వామి మలాధారణ దీక్షను అందరు పాటించాలని పేర్కొన్నారు. మార్కండేయ స్వామి అందరి దైవమని, దీన్ని ప్రజలందరు పాటించాలని కోరారు. అనంతరం శ్రీ మార్కండేయస్వామి దీక్ష పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తౌటం సమ్మయ్య, మోర విద్యాసాగర్, రమేష్, మొండయ్య, శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

గొల్లకుర్మల అభ్యున్నతికి ముఖ్యమంత్రి పెద్దపీట

- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్

మంచిర్యాల రూరల్, డిసెంబర్ 31: గొల్లకుర్మల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 27వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభకు పెద్దఎత్తున యాదవులు తరలివచ్చారని, మంచిర్యాల జిల్లా నుంచి వచ్చిన యాదవులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గొల్లకుర్మల కోసం రూ. కోటి నిధులతో ప్రత్యేక ఫండ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యాదవులందరు ఐక్యతగా ఉండి అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం సతీష్ యాదవ్, మల్లెత్తుల నరేష్, జిల్లా అధికార ప్రతినిధి, బ్రూకకర్, కార్యదర్శి నాగయ్య, చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జీ మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు గెల్లిమల్లేష్, శంకర్ యాదవ్, రమేష్ యాదవ్, బండారి ప్రసాద్ యాదవ్, కిష్టయ్య, గెల్లి వెంకన్న, కన్నయ్య, తిరుపతి, అంబటయ్య, సురేష్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బండి సదానందం యాదవ్

భీమా కోరేగాంకు తరలిన నాయకులు

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 31 : మహర్‌రెజ్మెంట్ అమర వీరుల త్యాగాలను స్మరించుటకు జనవరి 1న చలో భీమాకోరేగాం (పూనా, మహారాష్ట్ర)కు ఆదివారం సింగరేణియులు బస్సులలో తరలి వెళ్లారు. పెద్దఎత్తున ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకున్నామని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పులి మోహన్ అన్నారు. 1818, జనవరి 1న ఆత్మగౌరవం కోసం తెగ నరికిన తలలను సైతం పైకెత్తుకొని తిరగడం కోసం జరిగిన పోరాటంలో అసువులు బాసిన మహర్‌రెజ్మెంట్ వీరుల త్యాగాలను స్మరించుటకు ఈ మహాసభను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనడం కోసం గోదావరిఖని, వరంగల్ నుంచి సింగరేణియులు బయలుదేరారు. మాదాసు రాంమూర్తి, బడికెల సంపత్‌కుమార్, ఎరుకల చంద్రశేఖర్, గోషిక మల్లేషం, శ్రీరాంపూర్ నుంచి గోషిక మల్లేశ్ నాయకత్వంలో బయలుదేరి వెళ్లారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జయరాంరెడ్డి

జన్నారం, డిసెంబర్ 31: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లక్షెట్టిపేట సివిల్ జడ్జి జయరాంరెడ్డి తెలిపారు. కవ్వాల గ్రామంలో, ఇందన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల కొత్తపేట, కొలాంగూడ గ్రామాల్లో నెలకొన్ని ఉద్రిక్తుల నడుమ ఇక్కడి గిరిజనులకు చట్టాలపై అవగాహన ఉండాలన్న ఉద్దేశ్యంతో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలని, దీని వల్ల నేరాలను అదుపు చేయవచ్చని అన్నారు. రెండు సామాజిక కులాలకు చెందిన ప్రజలు ఒకరిపై ఒకరు దాడిలోకి దిగడం, సమాజంలో హింసను ప్రేరేపించడం నేరమన్నారు. సమాజంలో శాంతియుతంగానే పనులు చేయించుకోవాలని అన్నారు. గిరిజనుల్లో వెనుకబడ్డ సామాజిక సమాజంలో అక్షరాస్యులుగా మారాలని, దీని వల్ల బాహ్య ప్రపంచంపై, సమాజంపై అవగాహన ఉంటుందన్నారు.

కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీళ, శేషరావు, ఎంపీటీసీ రియాజోద్దీన్, లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్షెట్టిపేట జడ్జి జయరాంరెడ్డి

(Dwaraka) https://t.me/telugudailynews

బెల్లంపల్లి

రిటైర్డ్ కార్మికులను పట్టించుకునేది ఎవరు..?

భీమారం, డిసెంబర్ 31: సింగరేణిలో సుమారు 30 సంవత్సరాలు పని చేసి రిటైర్డ్ అయిన కార్మికుల సమస్యలను పట్టించుకునే వారు లేరని ఆల్ పెన్షనర్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఎస్వీ నర్సింహరావు అన్నారు. ఆదివారం భీమారం మండల కేంద్రంలో రిటైర్డ్ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న రిటైర్డ్ కార్మికులకు ఉచితంగా వైద్య సదుపాయం అందించాలని, ప్రస్తుతం రిటైర్డ్ కార్మికులకు పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నర్సింహ రావుతో పాటు ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, జే హనుమంతరెడ్డి, రాజారెడ్డి, మాధవరెడి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అరకొర వసతులు



జైపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న విద్యార్థులు

జైపూర్, డిసెంబరు 31 : తెలంగాణ ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు అరకొర వసతుల మధ్య కొనసాగుతున్నాయి. పక్కాగా నిర్మించిన భవనాలతో పాటు అద్దె భవనాల్లో పిల్లలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రత్యేకమైన వంట గదులు లేకపోవడంతో ఆరుబయట వంట చేయాల్సి వస్తోంది. ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా కొనసాగుతున్న కేంద్రాల్లో స్థల సమస్య తప్పడం లేదు. ఉన్నంతలో ఇమిడిపోవడం తప్పా అదనంగా వసతులు కల్పించకపోవడంతో వంట వార్పు ఇబ్బందిగా ఉంటుందని నిర్వాహకులు పేర్కొంటున్నారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న కేంద్రాల్లో కూడా స్థల సమస్య తీవ్రంగా ఉన్నట్లు పేర్కొంటున్నారు. ప్రభుత్వ పరంగా కేవలం 750 రూపాయలు మాత్రమే చెల్లిస్తుండటంతో అదనపు వసతులు కల్పించలేని పరిస్థితుల్లో కేంద్రాలు కొనసాగించాల్సి వస్తోందని అంగన్‌వాడీ కార్యకర్తలు పేర్కొంటున్నారు. మండల పరిధిలో 44 అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయి. ఇందులో శివ్వారం, టేకుమట్ల, మిట్టపల్లి,గంగిపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నప్పటికీ స్థల సమస్య ఉంది. అదే విధంగా వివిధ గ్రామాలకు సంబంధించి 15 కేంద్రాలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు అనుబంధంగా నడిపిస్తున్నారు. మిగితా 25 కేంద్రాలు అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్నాయి.

● కేంద్రాలకు పాలు సమకూర్చడం లేదు

అంగన్‌వాడీ కేంద్రాల ద్వార బాలామృతం, పాలు, కొడిగుడ్లు పంపిణీ చేయడంతో పాటు ఆకు కూరలు, పప్పుతో కూడిన ఆహారం వండి వడ్డించాల్సి ఉంటుంది. గర్భిణులకు ప్రతి రోజు 200 మి.లీ పాలు పంపిణీ చేయాల్సి ఉండగా కేంద్రాలకు సక్రమంగా పాలు సమకూర్చడం లేదని పేర్కొంటున్నారు. కోడిగుడ్డుతో కూడిన పౌష్టికాహారం అందించాల్సి వస్తోందని తెలిపారు. కేంద్రాలకు సరఫరా చేయాల్సిన పాలు నెల రోజుల్లో సగం రోజులు కూడా సరఫరా చేయడం లేదని పేర్కొంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కోడి గడ్డుతో పాటు బాలామృతం, ఆకుకూరతో కూడిన ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు.



పెగడపల్లిలో అంగన్‌వాడీ పిల్లలకు వంట చేస్తున్న ఆయా

మహర్ సైనిక్ విజయోత్సవాన్ని విజయవంతం చేయాలి

లింగాపూర్, డిసెంబరు 31: మహా ర్ సైనిక్ విజయోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దళితుల ఐక్య వేదిక మండల ప్రధాన కార్యదర్శి కాంబ్లె నాగ్‌సేన్, అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు దౌలే పులవంత్ విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భీమాకోరేగాం మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించే మహార్ సైనికుల విజయోత్సవ కార్యక్రమాన్ని చేపడుతు న్నామని చెప్పారు. మండలంలోని దళితులందరు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో దళిత నాయకులు గౌతం, వసంత్, రాజు, బబన్, రాజ్‌కుమార్, వరుణ్, విశ్వకాంత్, చంద్రభాన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

బెల్లంపల్లి, డిసెంబర్ 31 : బెల్లంపల్లి మండలంలోని తాళ్లగురిజాల గ్రామంలో కరీంనగర్ మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం బెల్లంపల్లి ఏసీపీ బాలుజాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పేద ప్రజల కోసం కార్పోరేట్ ఆసుప త్రులు ఇ లాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విష యమన్నారు. ప్రజలందరు ఉచిత వైద్య శిబిరాల్లో వైద్య కిత్సలు చేయించుకో వాలని ఏసీపీ సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి ఇన్‌చార్జీ గుర్రం కిరణ్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీ జీతో పాటు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయ డం జరిగిందన్నారు. ఈసీజీలో ఇబ్బంది ఉన్న వారికి గుండె సంబంధించిన పరీక్షలు రూ. 999కే చేయ నున్నట్లు వెల్లడించారు. మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రిలో 24 గంటలు స్పెషలిస్టులైన వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్ , సర్పంచు తిరుపతి, యూ త్ సభ్యుడు చాంద్ పాషా, పీఆర్ఓ అబ్దుల్ కలీమ్ కుమార్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏసీపీ బాలుజాదవ్

కల్యాణిఖని ఓపెన్‌కాస్టులో

రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

మందమర్రి, డిసెంబర్31 : మందమర్రి ఏరియా లోని కళ్యాణిఖని ఓపెన్‌కాస్టులో రికార్డు స్థాయి బొగ్గుఉత్పత్తిని సాధించారు. ఓపెన్‌కాస్టులోని అధికారులు, కార్మికులు సమిష్టికృషితో పెద్ద ఎత్తున ఉత్పత్తిని సాధిస్తున్నారు. ఓపెన్‌కాస్టు ప్రారంభమైన ఆరు నెలల్లోనే దాదాఉ 2లక్షల 58వేల బొగ్గు ఉత్పత్తిని డిసెంబర్ నెల వరకు సాధించారు. ఈ ఓపెన్‌కాస్టుకు 7లక్షల టన్నులు నిర్దేశించగా తక్కువ సమయంలోనే ఎక్కువ ఉత్పత్తిని సాధిస్తూ ఓపెన్‌కాస్టు అధికారులు, కార్మికులు రికార్డులు నెలకొల్పుతున్నారు. లక్ష్య సాదనకు మరో మూడు నెలలు మాత్రమే సమయం ఉండగా అనుకున్న ఉత్పత్తి ల క్ష్యాన్ని అధిగమించేందుకు ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్‌రామ్మూర్తి పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. ఎప్పటికప్పుడు కార్మికులు, అధికారులకు పలు సూచనలు ఇస్తూ బొగ్గు ఉత్పత్తి లక్ష్య ఆదనకు ప్రోత్సహాన్ని అందిస్తున్నారు. ఈ మూడు నెలలు కార్మికులకు ప్రోత్సహాబహుమతులు కూడ ప్రవేశపెట్టినందున లక్ష్యాన్ని సులువుగా అధిగమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ రామ్మూర్తి మాట్లాడుతూ ఏరియాకు కల్యాణిఖని ఓపెన్‌కాస్టు తలమాణికంగా మారనుందని ఆయన పేర్కొన్నారు. ప్రమాదరహిత



మాట్లాడుతున్న ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ రామ్మూర్తి

ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఓపెన్‌కాస్టులో కార్మికులు, అధికారులు సమిష్టికృషితో పని చేస్తున్నందున బొగ్గు ఉత్పత్తిని సాధిస్తున్నామన్నారు. నేటి నుంచి నూతన సంవత్సరం ప్రారంభం కానున్నందున కొత్త ప్రణాళికలతోముందుకు వెళ్తామన్నారు. కార్మికులకు, అధికారులకు వారి కుటుంబ సభ్యులు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

● డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రమేశ్

ఆసిఫాబాద్, డిసెంబరు31: విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం డీటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తున్నదని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడావి రమేశ్ అన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాలల్లో డీటీఎఫ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ డీఎటీఎఫ్ వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యత అనే లక్ష్యంతో పని చేస్తున్నదని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాజకమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ డీటీఎఫ్ అభివృద్ధి చెందాలంటే సభ్యత్వం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో రా ష్ట్ర కౌన్సిలర్ దుర్గం విస్తారు. ఆలం రాజన్న, వెడ్మ విజయప్రకాష్, ఉపాధ్యక్షులు ఆత్రం ఆనంద్ రావు, బానోత్ ప్రకాష్, కార్యదర్శులు మెస్రం నాగోరావు, మడావి ధర్మయ్య, ఆత్రం పితాంబర్, దుర్గం గురుపాదం, పొర్శెటి నాందే వ్, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

హలో...హలో..

నెన్నెల మండల అధికారుల ఫోన్ నంబర్లు..

● తహసీల్దార్	9491053557
● ఎంపీడీఓ	9492541660
● మండల విద్యాధికారి	9492968793
● ఎస్సై	9440795032
● మండల వ్యవసాయ అధికారి	8886612886
● ఫారెస్ట్ రేంజ్ అధికారి	9440810398
● మెడికల్ ఆఫీసర్	9908232535
● ఐకేపీ ఏపీఎం	9177202636
● ఈజీఎస్ ఏపీవో	8096604092
● పంచాయత్ రాజ్ ఏఈ	9440731694

కూరగాయల ధరలు



కూరగాయ పేరు	కిలో (ధర రూ.)
టమాట	10రూ.
పచ్చిమిర్చి	30రూ.
వంకాయ	30రూ.
క్యాబేజి	40రూ.
గోపిగడ్డ	60రూ.
అనుపకాయ	50రూ.
చిక్కుడుకాయ	60రూ.
క్యాప్సికం	80రూ.
అలచంతకాయ	30రూ.
తోటకూర	30రూ.
బీట్రూట్	60రూ.
●మాంసం......	
చికెన్	160రూ.
మటన్	550రూ.
చేపలు	150రూ.

(Dwaraka) https://t.me/telugudailynews

క్రైమ్ బిట్స్..

ఇల్లు దగ్ధం

మందమర్రి రూరల్, డిసెంబరు 31: మండలంలోని ఆదిల్‌పేటలో ఆదివారం ప్రమాద వశాత్తు ఇల్లు దగ్ధమైంది. ఆదిల్‌పేటలో పాగిడి భీమయ్య, బీమక్క కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఎప్పటిలాగానే ఆదివారం ఉదయం ఇంట్లోని దేవుళ్లకు దీపాలు పెట్టిన అనంతరం ఇంటికి తాళంపెట్టి మేకలు కాయడానికి భీమయ్య, పత్తి పనుల నిమిత్తం భీమక్క వెళ్లారు. ప్రమాద వశాత్తు ఇంట్లో వెలిగించిన దీపం కిందపడి మంటలు అంటుకున్నాయి. ఈ మంటల్లో 50కిలోల బియ్యం, ఇంట్లోని వస్తువులు, బట్టలు మొత్తం కాలిపోయాయి. ఘటన స్థలాన్ని తహసీల్దార్ ఇంతియాజ్ అహ్మద్,ఆర్ఐ దేవరాజ్ పరిశీలించారు. రూ. లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రెబ్బెన, డిసెంబరు 31: మండలంలోని వంకులం సమీపంలో శనివారం రాత్రి కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో కాగజ్‌నగర్‌కు చెందిన కోళ్ల శివప్రసాద్(23) అనే యువకుడు మృతి చెందాడు.ఎస్సై నరేష్‌కుమార్ కథనం ప్రకారం... కాగజ్‌నగర్ చెందిన శివప్రసాద్ తన స్నేహితుడు జితేందర్ రెడ్డితో కలిసి శనివారం రాత్రి ఎక్స్ రోడ్డు నుంచి కాగజ్‌నగర్‌కు కారులో బయలుదేరారు. వంకులం బస్టాండ్ సమీపంలో కారు అదుపు తప్పి బోల్తా పడడంతో శివప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన జితేందర్‌ను హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణాన్ని బలిగొన్న పంట నష్టం

- కౌలు రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం
- భార్య మృతి, భర్త పరిస్థితి విషమం



ఆత్మహత్యకు పాల్పడ్డ యమున

లక్షెట్టిపేట, డిసెంబరు 31: మండలంలోని చందారం గ్రామంలో పంట నష్టంతో అప్పులపాలైన కౌలు రైతు దంపతులు శనివారం రాత్రి ఆతహత్యాయత్నం చేశారు. లక్షెట్టిపేట ఏఎస్సై ఇస్సాక్ కథనం ప్రకారం.. చందారం లంబాడి తండాకు చెందిన బాపులాల్ (34), యమున (30) దంపతులు ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకొని వరి, పత్తి సాగు చేస్తున్నారు. వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడి తిరిగి రాక రూ.5 లక్షలు అప్పులు కావడంతో ఇద్దరూ మనస్తాపానికి గురై పురుగుల మందు తాగారు. కుటుంబీకులు లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా భార్య యమున మృతి చెందింది. బాబులాల్ పరిస్థితి విషమంగా ఉండటంతో మంచిర్యాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాగజ్‌నగర్‌లో భారీ చోరీ..

- మీనాక్షి జువెల్లర్స్‌లో దొంగతనం
- 60తులాల వరకు అపహరణ
- అంతర్రాష్ట్ర ముఠా సభ్యుల పనిగా పోలీసుల అనుమానం



చోరీ వివరాలు సేకరిస్తున్న ఎస్పీ కల్మేశ్వర్ సింగనవార్

కాగజ్‌నగర్, డిసెంబరు 31 : కాగజ్‌నగర్‌లో భారీ చోరీ జరిగింది. పట్టణంలోని మీనాక్షి జువెల్లర్స్‌లో శనివారం అర్ధరాత్రి చోరీకి పాల్పడిన దుండగులు సుమారు 60 తులాల బంగారు నగలు అపహరించినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. రాత్రి 12.55 గంటలకు అంతర్రాష్ట్ర ముఠాకు సంబంధించిన వ్యక్తు లు ఎర్టిగా వాహనంలో కాగజ్‌నగర్‌కు చేరుకొని చోరీకి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద భాగంలో నాలుగు జువెల్లరీ షాపులు వరుసగా ఉండగా, మొదట ఉన్న మీనాక్షి జువెల్లర్స్ షట్టర్లను వెంట తెచ్చుకున్న గడ్డపారలతో పైకెత్తి నగలను దోచుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. పక్కనే ఉన్న మరో బంగారం షాపులో కూడా చోరీకి యత్నించినట్లు పోలీసులు గుర్తించారు. తన బంధువులను తీసుకవచ్చేందుకు రైల్వే స్టేషన్‌కు వెళుతున్న కానిస్టేబుల్ మధు అనుమానాస్పదంగా కనిపించిన వాహనం వద్దకు వెళ్లి వివరాలను అడిగారు. దీంతో ముఠాకు చెందిన నలుగురు వ్యక్తులు కానిస్టేబుల్‌పై దాడి చేసేందుకు కూడా ప్రయత్నించారు. దీంతో కానిస్టేబుల్ ఉన్నతాధికారులకు సమాచారం అందించాడు. పోలీసులు అధికారులు అప్రమత్తయ్యేలోపు దుండగులు తప్పించుకొని పరారయ్యారు. ఫింగర్ ప్రింట్స్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో పూర్తి వివరాలు సేకరించి మంచిర్యాల ఫోరెనిక్స్ ల్యాబోరేటరీకి వెళ్లారు. మీనాక్షి జ్యువెలర్స్ యాజమాని కొలిపాక చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న డీఎస్పీ పి.సాంబయ్య, సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

● ఘటనపై ఎస్పీ వాకాబు...

చోరీ ఘటనపై ఎస్పీ కల్మేశ్వర్ సింగనవార్ పూర్తి స్థాయిలో వాకాబు చేశారు. అన్ని దుకాణాల సీసీ పుటేజ్‌లను పరిశీలించారు.దుకాణాల్లో ఎంత మేర పోయిందన్న వివరాలను సేకరించారు. అలాగే ఎర్టిగా వాహనం వివరాలను సేకరించారు. వీటితో పాటు ప్రత్యక్షంగా ముఠా సభ్యులకు ఎదురొడ్డిన కానిస్టేబుల్ మధు నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి 12.55 గంటలకు చోరీ జరిగిందన్నారు. ఈ విషయంపై సమగ్రస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. సమాచారం మేరకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావి శ్రీనివాస్ సైతం ఘగన స్థలాన్ని సంద ర్శించి చోరీ విషయంపై ఆరా తీశారు.

అనుమానమే పెనుభూతమై..

- భార్య, కొడుకు గొంతుకోసి చంపిన కసాయి
- మద్యం మత్తులో ఘాతకం





మృతి చెందిన చిన్నారి వివేక్, నిందితుడు శ్రీనివాస్(ఫైల్)

నస్పూర్, డిసెంబరు 31: అనుమానంతో భార్య, కొడుకు గొంతులను కోసి హతమార్చిన ఘటన ఆదివారం నస్పూర్‌లో జరిగింది. ఈ ఘటనలో సంపంగి బాలమ్మ (25), సంపంగి వివేక్ (ఆరు నెలలు) అక్కడికక్కడే మృతిచెందాడు. రూరల్ సీఐ ప్రమోద్‌రావు, సీసీసీ ఎస్సై ఉమా సాగర్‌ల కథనం ప్రకారం.. మృతురాలి కుటుంబీకులు మండల కేంద్రంలోని విద్యానగర్‌లో రోళ్లను తయారు చేసి జీవనం సాగిస్తుంటారు. పోచమ్మ కూతురైన బాలమ్మను సంపంగి శ్రీనివాస్ (30)తో 2016లో వివాహం జరిపించారు. పెళ్లయిన నాటి నుంచి దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. చాలా సార్లు పెద్దల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. అయినా మారకపోవడంతో భర్త దగ్గర నుంచి వచ్చి బాలమ్మ తల్లి దగ్గర ఉంటున్నది. ఇటీవల క్రిస్మస్‌కు ముందు శ్రీనివాస్ వచ్చి భార్యను పంపాలని కోరితే పంపలేదు. నస్పూర్‌లోనే భార్యతో కలిసి ఉంటానని చెప్పడంతో బాలమ్మ కుటుంబ సభ్యులు ఒప్పుకున్నారు. శ్రీనివాస్ ఆదివారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో మద్యం మత్తులో భార్య బాలమ్మపై దాడి చేసి కత్తితో గొంతు కోశాడు. అనంతరం ఆరు నెలల వయసున్న కొడుకుపై దాడిచేశాడు. లోపలి నుంచి అరుపులు వినిపించడంతో బయట ఉన్న వారు గదిలోకి వెళ్లే సరికి రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో నిందితుడు శ్రీనివాస్ అక్కడి నుంచి పారిపోయాడు. అప్పటికే బాలమ్మ, ఆమె కుమారుడు వివేక్ మృతి చెందారు.

తన బిడ్డను రెండేళ్ల కిందట శ్రీనివాస్ పెళ్లి చేసుకున్నాడని, అప్పటి నుంచి అనుమానంతో ప్రతి రోజు కొడుతున్నాడని మృతిరాలి తల్లి పోచమ్మ చెప్పింది. శ్రీనివాస్‌కు ఇదివరకే వివాహం జరిగిందని, ఆమెను కూడా వేధింపులకు గురి చేసి విడాకులు ఇచ్చాడని పోచమ్మ పేర్కొంది. నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆమె పోలీసులకు విజ్ఞప్తి చేసింది. కాగా నిందితుడు సంపంగి శ్రీనివాస్‌ది మహబూబ్‌బాద్ జిల్లా గూడురు స్వగ్రామం కాగా, ప్రస్తుతం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం రంగపూర్‌లో నివాసం ఉంటున్నాడు. శ్రీనివాస్ వరంగల్ జిల్లాలో పలు కేసుల్లో నిందితుడు. ఘటన స్థలాన్ని మంచిర్యాల పట్టణ, రూరల్ సీఐలు వేణు చందర్, ప్రమోద్‌రావు, సీసీసీ ఎస్సై ఉమా సాగర్ పరిశీలించి వివరాలను సేకరించారు. ఆదివారం సాయంత్రం మంచిర్యాల డీసీపీ వేణు గోపాల్‌రావు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ పెళ్లితో
ఇరు వర్గాల ఘర్షణ

- కాసిపేట పోలీస్‌స్టేషన్‌లో ఉద్రిక్తత
- ఆందోళనకు దిగిన అమ్మాయి కుటుంబీకులు
- అబ్బాయిపై కేసు నమోదు

కాసిపేట, డిసెంబరు 31 : మండలంలోని సోమగూడెం లంబడా తండాకు చెందిన మైనర్‌ను అదే తండాకు చెందిన భదావత్ కృష్ణ ప్రేమించి పెళ్లి చేసుకోవడంతో ఇరు వైపులా వారు ఘర్షణకు దిగారు. దీంతో రెండు వర్గాలు పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవం ఘర్షణకు దారి తీసింది. సోమగూడెం లంబడా తండాకు చెం దిన బాలిక అదే తండాకు చెందిన భదావత్ కృష్ణ ఏడాది కాలంగా ప్రేమించుకుంటున్నారు. శుక్రవారం వీరిద్దరు ఇంట్లో నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకున్నారు. తిరిగి శనివారం కాసిపేట పోలీసులను ఆశ్రయించారు. అమ్మాయి తండ్రి పోలీస్‌స్టేషన్ చేరుకొని తన కూతురు అదృశ్యమైందని శుక్రవారం సాయంత్రం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో శనివారం ప్రేమజంట పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారనే సమాచారంతో తండాలోని ఇరువర్గాలు అక్కడికి చేరుకుని పరస్పర దాడులకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండడంతో ఎస్సై సతీష్ ప్రేమ జంటను సీఐ దగ్గరకు తీసుకెళ్లారు. దీంతో ఆగ్రహించిన అమ్మాయి కు టుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. అమ్మాయికి మైనర్ అని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన కూతురు ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నదని చెప్పాడు. తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో మైనర్‌ను పెళ్లి చేసుకోవడం నేరమని భదావత్ కృష్ణపై కేసు నమోదు చేసినట్లు కాసిపేట ఎస్సై సతీష్ తెలిపారు. అమ్మాయి ఒప్పుకుంటే తల్లిదండ్రుల వద్దకు పంపిస్తామని హామీ ఇచ్చారు.

జిన్నింగ్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం.. దగ్ధమైన పత్తి నిలువలు

భైంసా, డిసెంబరు31 : నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కృష్ణ కాటన్ కంపెనీలో ఆదివారం ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫ్యాక్టరీలోని జిన్నింగ్ విభాగంలో పత్తి జిన్నింగ్ ప్రక్రియ జరుగుతుండగా మెకానికల్ స్పార్క్ సమస్య ఏర్పడి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో జిన్నింగ్ మిల్లులోని బెల్ట్‌తో యంత్ర పరికరాలు దెబ్బతినగా కొద్ది మేర పత్తి నిల్వలు దగ్ధమయ్యాయి. ప్రమాదాన్ని స్వల్ప వ్యవధిలోనే ఫ్యాక్టరీ నిర్వాహణ సిబ్బంది గుర్తించి అందుబాటులో ఉన్న నీటితో మంటలను ఆర్పివేసే చర్యలు చేపట్టారు. అగ్నిమాపక శాఖాధికా రులకు అందించారు. దీంతో ఫైర్ ఆఫీసర్ చరణ్ కుమార్ హుటా హుటిన అగ్నిమాపక వాహనంతో ఘటన స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది.

(Dwaraka) https://t.me/telugudailynews

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమిలావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● టీఆర్‌ఎస్‌వీ పటిష్టతకు పాటుపడాలి ● ప్రభుత్వ విప్‌నల్లాల ఓదెలు



నియామకపత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు

మందమర్రి, డిసెంబర్ 31: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు సూచించారు. ఆదివారం స్థానిక రెండో జోన్‌లోని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు నివాసం వద్ద చెన్నూర్ నియోజకవర్గ టీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడిగా నియమితులైన కిష్టంపేటకు చెందిన రాకేశ్ గౌడ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత సీమాంధ్రపాలకులు తెలంగాణలో అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల సంక్షేమానికే ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని పూర్తిగా అర్హులకు అందేలా చేపడుతున్న ఘనత ప్రభుత్వానిదే అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడం కోసం వ్యవసాయరంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అనేక ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు. తాగునీటికు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా చెరువుల మరమ్మతులు చేపడుతున్నామన్నారు. చేతివృత్తులకు చేయూతనిచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించి సురక్షితనీరు అందించేందుకు మిషన్ కాకతీయలాంటి బృహత్తర పథకం చేపట్టామన్నారు. రైతాంగానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తూ నాణ్యమైన విద్యుత్‌ను అందజేస్తుంది తమ ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేపడుతున్న తమ ప్రభుత్వ తీరును జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రతిపక్షాల తీరును ఎండకట్టాలని ఆయన పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతోపని చేసే వారికి తగు విధంగా పదవులు కట్టబెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వి ర్రాష్ట సంయుక్త కార్యదర్శి ఎండీ ముజాహిద్, కేసీఆర్‌సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లాల శ్రావణ్, జిల్లా కోఆర్డినేటర్ బడికెల శ్రావణ్, జిల్లా పట్టణ నాయకులు శేఖర్, ముస్తాఫా, శ్రీకాంత్‌గౌడ్, మాసు వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

● నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు..

నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పేర్కొన్నారు. ఆదివారం ఆయన నివాసంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. నియోజకవర్గంలో మిషన్‌కాకతీయ కింద 169 చెరువులను మరమ్మతులు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వీటి ద్వారా 14,352 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇస్తామని తెలిపారు. ఈ చెరువులకు సంబంధించి రూ.32కోట్ల 67లక్షల 78వేలు చెల్లింపులు జరిగాయని తెలిపారు. అదే విధంగా మిషన్‌భగీరథ కింద వందకోట్ల పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయని వీటితోపాటు ట్యాంక్(ఇంట్రావిలేజ్) పైప్‌లైన్ పనులు 150కోట్లతో కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణాల్లో 38.75కోట్ల పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ కింద 88కోట్ల పనులు సాగుతున్నాయని తెలిపారు. ఆర్‌అండ్‌బీ కింద నియోజకవర్గంలో ప్రజల ప్రయాణ, రవాణసౌకర్యం నిమిత్తం గ్రామీణ, పట్టణాలకు సంబంధించి రహదారులకు 197కోట్ల పనులు జరుగుతున్నాయని తెలిపారు. దీనితో పాటు నేషనల్‌హైవే ఇందారం నుంచి అర్జున్‌గుట్ట వరకు 240 కోట్ల రోడ్డు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల కింద 8కోట్ల పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇంకా మిగిలిన పనులకు ప్రాజెక్టులు, ఇతర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి 24గంటలు విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని రైతు కుటుంబాల నుంచి హర్షం వ్యక్తమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కింద మందమర్రి మున్సిపాలిటిలో మరుగుదొడ్ల లక్ష్యాన్ని పూర్తిచేసిందని, మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా ఎంపికైందని హర్షించదగ్గ విషయమన్నారు. ప్రజాహితమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని, ముఖ్యమంత్రి చేపడుతున్నటువంటి ప్రజాసంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. 2018 నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

ముగిసిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు



విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్

బెల్లంపల్లి టౌన్, డిసెంబర్ 31: బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి తిలక్ క్రీడామైదానంలో జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 29న ప్రారంభమైన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు 30వ తేదీ రాత్రి ఘనంగా ముగిసాయి. హామ్మెర్‌త్రో, డిస్కత్రో, జావలీన్‌త్రో, షాట్‌పుట్, 10కెఎం రన్, 10కెఎం రన్ షాట్‌పుట్, 400మీటర్స్, లాంగ్‌జంప్, హామ్మెర్‌త్రో, డిస్కత్రో, జావలీన్‌త్రో, షాట్‌పుట్, 200, 300, 400, హర్డ్లెస్, ట్రిపుల్‌జంప్, 4 ఇన్‌టూ 400మీటర్స్ రిలే, 1500 మీటర్స్, 5000మీటర్స్ వాకింగ్,5000,200 మీటర్స్, పోలేవాల్యూట్, 80, 100, 110 మీటర్ల హర్లెస్, 800మీటర్స్, 4 ఇన్‌టూ, 100 మీటర్స్ రీలే, 100 మీటర్ల పరుగుపందాలలో గెలుపొందిన విజేతలకు శనివారం రాత్రి మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, మాస్టర్స్ వెటరన్ అథ్లెటిక్ అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడు, వరంగల్ సీబీసీఐడి డీఎస్పీ పులియాల రవికుమార్, హసన్‌పర్తి సీఐ పులియాల కిషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రేణికుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో రెండు రోజుల పాటు జరిగిన అథ్లెటిక్స్ పోటీలు జాతీయ స్థాయి పోటీలను తలపించాయని తెలిపారు. 35 సంవత్సరాల నుంచి 85 సంవత్సరాల వయస్సు గల వారు రాష్ట్ర నలుమూలల నుంచి స్త్రీ, పురుషులు హాజరై క్రీడాఖ్యాతిని రాష్ట్రానికి చాటి చెప్పారని పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నెలలో ఇదే క్రీడామైదానంలో జాతీయ ఫుట్‌బాల్, జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు బెల్లంపల్లిలో నిర్వహించి తీరుతామని మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రవికుమార్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ క్రీడా మైధానం జాతీయ క్రీడలకు వేదిక అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఆరెపెల్లి శ్రీనివాస్, మిట్టపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శి, ఎస్కే రాజ్‌మహ్మద్, జాతీయ రగ్బీ ఫుట్‌బాల్ అసోసీయేషన్ కార్యదర్శి సంజయ్ కుమార్, పీఆర్‌ఓలు పులియాల రాజు, రవినాయక్ ,అరుణ్‌కుమార్, కార్యదర్శులు యాదండ్ల భాస్కర్, బండిరవి, ఎండి చాంద్‌పాషా, యాదండ్ల కృష్ణమూర్తి, బలరాం, కన్నూరి వెంకటేశ్వర్లు, జిల్లా అండర్- ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బొంకూరీ బాబురావు, తెలంగాణ పీఈటీల అసోసీయేట్ అధ్యక్షుడు కె రామ్‌మోహన్, జిల్లా కార్యదర్శి సిరంగి గోపాల్, పీడీలు ఏ రమేశ్, కె పద్మ, శ్రీనివాస్, నిట్టూరి సంతోశ్, మల్లెపల్లి బబ్లు, జెడ్ అనీల్ కుమార్, పాల్గొన్నారు.

● క్రీడామిత్రులను కల్పింది..

వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలయ్య గౌడ్



రెండు రోజుల పాటు జరిగిన అథ్లెటిక్స్ పోటీలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల క్రీడాకారులను ఐక్యం చేశాయి. క్రీడల పట్ల ఆసక్తి తగ్గిపోతున్న ఈ రోజుల్లో యువకులను, విద్యార్థులను, క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపాయి. క్రీడ మిత్రులను కలిసే అదృష్టం దొరికింది.

● క్రీడాస్ఫూర్తిని కల్గించింది..


కట్కం రఘు జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు



ఇక్కడ జరిగిన క్రీడలు క్రీడాకా రుల్లో స్ఫూర్తిని కల్గించాయి. రాష్ట్రంలో ఉన్న వెటరన్ క్రీడాకారులతో ఒక సం ఘాన్ని ఏర్పాటు చేసి పూర్వ క్రీడాకా రులకు అండగా నిల్చేందుకు దోహద పడ్డాయి.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews



గ్రామాల్లో ఏర్పాటు చేసిన సోలార్ మంచినీటి పథకం



'కన్నీటి' కష్టాలకు చెక్..

- మారుమూల గ్రామాల్లో సోలార్ పంపు సెట్లు
- తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం
- రూ.1.28 కోట్లతో 32 గ్రామాల్లో ఏర్పాటు

ఆసిఫాబాద్ రూరల్, డిసెంబర్ 31: కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన గ్రామాలే ఎక్కువగా న్నాయి. ఈ గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరం చేందుకు అధికారులు గ్రామాల్లో నీటి ట్యాంకులు నిర్మించినప్పటికీ తాగునీటి సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కావడం ఏలదు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యలు కొన్ని గ్రామాల్లో తీవ్రమవుతున్నాయి. అడవుల్లో ఉన్న గ్రామాలలో అయితే విద్యుత్ సమస్యల కారణంగా విద్యుత్ సరఫరాకు తరుచు అంతరాయం ఏరక్లాడుతూ నీటి పంపులు కాలిపోతున్నాయి. దీంతో గ్రామాలలో నీటి పథకాలు ఉన్నప్పటికీ సక్రమంగా పని చేయడం లేదు. ఇలాంటి మారుమూల గ్రామాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సోలార్ పంపు సెట్ల ద్వారా తాగునీటిని అందించాలని భావించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టింది. జిల్లాలో అత్యంత మారుమూల ప్రాంతాలను గుర్తించి ఆ గ్రామాల్లో శాశ్వత ప్రతిపాదికన సోలార్ ఆధారత పంపు సెట్లను ఏర్పాటు చేస్తున్నారు. దాదాపుగా 32 గ్రామాల్లో రూ.1.28 కోట్లతో ప్రత్యేకంగా ఈ పంపు సెట్లను ఏర్పాటు చేసి మారు మూల గ్రామాల్లో శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నారు.

32 గ్రామాల్లో సోలార్ పంపు సెట్లు

గిరిజన ప్రాంతాలు ఎక్కువగా న్న జిల్లాలోని 32 గ్రామాల్లో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేయడం ద్వారా ఆ గ్రామాల గిరిజనులకు తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆసిఫాబాద్, జైనూర్, కెరమెరి, రెబ్బెన, సిర్పూర్(యు), తిర్యాణి, మంలాల్లో మారు మూల ప్రాంతాల్లో 32 గ్రామాలకు టీఎస్ఆర్‌డబ్ల్యూఎస్‌ఎస్‌పీ(తెలంగాణ రాష్ట్ర రూరల్ వాటర్ సప్లయి సోలార్ పంప్స్) అనే పథకం ద్వారా ప్రపంచ బ్యాంకు నిధుల ద్వారా ఈ స్కీంలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కొక్క గ్రామంలో సోలార్ పంపు సెట్‌ను ఏర్పాటు చేసేందుకు రూ.4 లక్షలను వెచ్చించనున్నారు. జైనూర్ మండలంలో రెండు గ్రామాలు, మార్లవాయి పంచాయతీలోని లక్ష్మణ్ పటేల్‌గూడ, ఊసేగాం పంచాయతీలోని పోచం లొద్ది, కెరమెరి మండలంలోని 9 గ్రామాలు కోట, అంతాపూర్, ముఖ్దంగూడ, శంకర్‌లొద్ది, గోండ్‌గూడ, లెండిజాల, గౌరి, లెండిగూడ, ఇందాపూర్ గోండ్‌గూడ, రెబ్బెన మండలంలోని ఒక గ్రామం, సిర్పూర్(యు)లోని గోండుగూడ, గుమ్నూర్, కమ్ముగూడ, మారుగూడ, కారోబారి గూడ, పిట్టగూడ, లింగాపూర్, చోర్‌పల్లి, పంగిడి, శెట్టిహడ్పనూర్‌తో పాటు మండలంలోని మరో ఆరు గ్రామాలు ఉన్నాయి. అదే విధంగా తిర్యాణి మండలంలోని గిన్నెధరి పంచాయతీ పరిధిలోని నవేగాడ్, లొద్దిగూడ పంచాయతీలోని లొద్దిగూడ, గడెల్‌పల్లి పంచాయతీలోని రాళ్లకన్నెపల్లి గ్రామాలు ఎంపిక అయ్యాయి. గ్రామాల్లో సోలార్ పంపు సెట్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు ఒక్కొక్క పథకానికి రూ.4 లక్షల చొప్పున రూ.1.28 కోట్లు ఖర్చు చేయనున్నారు.

తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

జిల్లాలోని గిరిజన గ్రామాల్లో ప్రతి వేసవిలోనూ తాగునీటి సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్న ఈ మారు మూల గిరిజన గ్రామాల్లో సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేస్తుండడంతో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కానున్నది. ఈ గ్రామాల్లో రక్షత నీటి సరఫరా శాఖ ద్వారా ట్యాంకు ఉన్నప్పటికీ విద్యుత్ సమస్యల కారణంగా పథకాలు పని చేయడం లేదు. వేసవిలో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటోంది. ఫలితంగా గిరిజనులు ప్రతి ఏటా వేసవి కాలంలో వాగుల్లో, చెలిమెల నీటితో తమ దాహార్తిని తీర్చుకుంటున్నారు. ఎండలు మరీ ఎక్కువగా ఉన్న సమయాల్లో వాగులు, చెలిమెలు కూడా ఎంపి పోవడంతో తాగునీరు దొరకడం కష్టమవుతుంది. ఇలాంటి గ్రామాలకు వేసవిలో ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా చేపడుతున్న అధికారులు గ్రామాలకు కావాల్సిన నీటిని అందిస్తున్నప్పటికీ తాగునీటి సమస్యలు మాత్రం శాశ్వతంగా పరిష్కారం కావడం లేదు. దీంతో ఈ గ్రామాల్లో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేసి గ్రామాలకు నీటి సమస్యలు లేకుండా శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. మారు మూల గ్రామాల్లో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేసి వాటి నిర్వాహణ సాధ్యమైంతన వరకు ఆయా గ్రామాల ప్రజలే చూసుకునేలా చర్యలు చేడపతున్నారు. విద్యుత్‌తో సంబంధం లేకుండా పని చేసేలా సోలాప్ పంపు సెట్ల ద్వారా ఈ గ్రామాల్లో తాగునీటి పథకాలు పని చేయనున్నాయి. ఈ గ్రామాల్లో సోలార్ పంపు సెట్ల పథకం విజయవంతమైతే మరిన్ని మారు మూల గ్రామాల్లో ఇలాంటి పథకాలను అమలు చేసే అవకాశం ఉంది. సౌరశక్తితో పని చేసే సోలార్ మోటార్లు విద్యుత్ అవసరం లేకుండా పని చేస్తాయి. టీఎస్ఆర్‌డబ్ల్యూఎస్ఎస్‌పీ ద్వారా ఎంపికైన గ్రామాల్లో అవసరమైన చోట కొత్త బోర్లు వేసి నీటి సామర్థ్యాన్ని బట్టి 1 లేదా 2హెచ్‌పీ మోటార్లను ఏర్పాటు చేస్తారు. సోలార్ ఫలకలకు అనుసంధానంగా బ్యాటరీ ఉంటుంది. సూర్యకాంతితో బ్యాటరీ చార్జీ అవుతుంది. నీరు అవసరమున్నప్పుడు మోటారు ఆన్ చేసుకోవచ్చు. విద్యుత్ అవసరం లేకుండానే కేవలం సౌరశక్తితోనే మోటారు నడుస్తుండటం వల్ల ఎప్పుడు నీళ్లు కావాలంటే అప్పుడు మోటారు ఆన్ చేసి నీటిని తీసుకోవచ్చు.

సినీ దర్శకుడిగా సింగరేణి బిడ్డ

- ప్రతిభ చూపుతున్న కోల్‌బెల్ట్ యువకుడు

శ్రీరాంపూర్, డిసెంబర్ 31: శ్రీరాంపూర్‌కు చెందిన ఓ యువకుడు సినిమాలపై బాల్యంలో ఆసక్తి పెంచుకుని ప్రతిభ చూపుతున్నారు. సింగరేణి ప్రాంతంలో విద్యభ్యాసం చేసిన సంపత్ సినీరంగం వైపు దృష్టి మరల్చారు. కుటుంబ నేపథ్యానికి సినీమా ఇండస్ట్రీతో సంబంధం లేనప్పటికి తన ఆత్మ విశ్వాసంతోనే ఆ రంగంలోకి అడుగు పెట్టారు. ముందుగా సహ దర్శకునిగా చేరి సినీ రంగంలో ప్రముఖ దర్శకుడిగా రాణిస్తూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

కుటుంబ నేపథ్యం...

రుద్రారపు లక్ష్మి-వెంకటయ్యల దంపతులకు సంపత్, చిరంజీవి, కూతురు రాధ ఉన్నారు. ఇందులో పెద్దవాడైన సంపత్ శ్రీరాంపూర్‌లోని శారద శిశుమందిర్‌లో 7వ తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం మంచిర్యాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. హైదరాబాద్‌కు వెళ్ళి అక్కడే ఇంజనీరింగ్ చేశారు. ఆ సమయంలో కొన్ని కథలు రాసి వాటిపై తోటి స్నేహితులతో చర్చించేవారు. బీటెక్ పూర్తి కాగానే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ రంగంలో ఉద్యోగం చేశారు. అప్పటి నుంచి ఉద్యోగం చేస్తూనే సినీమాల్లో అవకాశం కోసం అన్వేషించారు.

తండ్రికి తెలియకుండానే...

సినిమా రంగంపై ఉన్న మక్కువతో సంపత్ తన తండ్రికి తెలియకుండానే ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. అలా నాలుగేళ్ళుగా సినీమా దర్శకునిగా అవకాశం కోసం ప్రయత్నించిన సంపత్‌కు మంత్ర సినిమా నిర్మాత రవి ప్రకాష్‌తో పరిచయం ఏర్పడింది. ఆయన దర్శకుడు తులసిరాంకు పరిచయం చేశారు. అతనికి దర్శకత్వంపై ఉన్న ఆసక్తిని గమనించి మంత్ర సినిమాకు అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసే అవకాశం ఇచ్చారు. ఆ సమయంలో మంత్ర బృందం కొత్త సినిమా ప్రారంభించి సంపత్‌కు అవకాశం ఇచ్చినా అది మధ్యలోనే ఆగిపోయింది. దీంతో తీవ్ర నిరాశతో కొన్ని రోజులుగా ఖాళీగా ఉన్న సంపత్ తర్వాత వైవీఎస్ చౌదరి వద్దకు చేరారు. అప్పుడు సాయిధర్మతేజ్‌తో నిర్మించిన రేయ్ సినిమాకు పనిచేసే అవకాశం దక్కింది. రేయ్ సినిమాకు పని చేస్తున్న సమయంలోనే అసోసియేట్ దర్శకునిగా పని చేస్తున్నట్లు సంపత్ తండ్రి వెంకటయ్యకు తెలిసింది. తన కుమారునికి సినిమా రంగంపై ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహించడమే కాకుండా ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చూసుకున్నారు.



దర్శకుడు రుద్రారపు సంపత్

ఏక్ సినిమా దర్శకుడిగా...

తన కథను ఎందరో నిర్మాతలకు వివరించినప్పటికి బాగుందనడమే తప్ప నిర్మించేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన రుద్రారపు సంపత్‌కు ఇంజనీరింగ్‌లో తన స్నేహితుడైన వరంగల్‌కు చెందిన హరికృష్ణ తారసపడ్డాడు. సంపత్ సిద్ధం చేసుకున్న కథను విన్న హరికృష్ణ సినీమా తీసేందుకు ముందుకు వచ్చారు. దీంతో సంపత్ దర్శకత్వంలో హీరోహీరోయిన్‌లుగా బిష్ణుఅధికారి, హిమాన్షికురాణా, అపర్ణశర్మలతో ఏక్ సినిమాను ప్రారంభించారు. ఇందులో సీనియర్ హీరో సుమన్, పృధ్వీ, బెనర్జీ, శ్రవణ్ వంటి నటులతో 40రోజుల పాటు పని చేశారు. మూడేళ్ళలో పూర్తి చేసి ఆడియో వేడుకలను హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో నిర్వహించగా ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున పాటల సీడీలను విడుదల చేశారు. ఏక్ సినిమా జనవరి మాసంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

కుటుంబ సభ్యుల ప్రోత్సాహం...

తన తల్లిదండ్రులు వెన్నుతట్టడం వల్లే తాను ముందుకు సాగానని సంపత్ పేర్కొంటున్నారు. తాను సినిమాల్లోకి వెళ్ళుతానని చెబితే వద్దన్న తండ్రి తన ఆసక్తిని గమనించి అండగా నిలిచాడన్నారు. ఓ సినిమాకు పని చేస్తున్న సమయంలో ఇతర వాటిపై శ్రద్ధ పెట్టకుండా చూసుకోవాలని తన తండ్రి జాగ్రత్తలు చెప్పేవాడన్నారు. 2014లో మహారాష్ట్రలోని చంద్రాపూర్‌కు చెందిన మంజులను వివాహం చేసుకున్న తర్వాత అతనికి మద్దతు మరింత పెరిగింది. భర్త ఇప్పుడిప్పుడే సినిమా రంగంలో ఎదుగుతుండటంతో సంపత్‌పై భారం పడకుండా వారి పిల్లలు ఇషాశ్రీ, నిత్యశ్రీ, కళ్యాణ్‌తేజ్ బాగోగులు, చదువులను చూసుకుంటున్నారు.



నటుడు సుమన్‌కు దృశ్యాలపై వివరిస్తున్న సంపత్(ఫైల్)



తులసి ఆకులతో రోగాలు మాయం..!

ఎంతో పవిత్రంగా భావించి నిత్యం పూజలు చేసే తులసి చెట్టు ఆకులు మానవాలికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తుంది. తులసి ఆకులతో ఇంట్లో తయారు చేసిన చిట్కాలతో అనేక ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చు. అనేక చిన్న చిన్న ఆరోగ్య సమ్యలతో ఇబ్బంది పడుతున్న వారు తులసి ఆకులతో ఇంట్లోనే తయారు చేసిన చిట్కాలతో ఉపశమనాన్ని పొందవచ్చు. ◆ వాంకిడి

- జ్ఞాపకశక్తి పెంచడంతో తులసి ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి. నిత్యం కొన్ని తులసి ఆకులను నమిలి తింటుంటే మెదడు చురుగ్గా మారి జ్ఞాపకశక్తి పెరుగుతుంది.
- కొన్ని తులసి ఆకులను కొద్దిగా యాలకుల పొడిని , కొంచెం చక్కెరను తీసుకుని అర లీటరు నీటలో బాగా మరిగించి ఆ ద్రవాన్ని సేవిస్తే జ్వరం, జలుబు వంటి అంటు వ్యాధులు తగ్గతాయి.
- కొన్ని తులసి ఆకులను తీసుకుని నమలి రసాన్ని మింగితే దగ్గు,

రసం సేవిస్తే జలుబు, గొంతునొప్పి నుంచి ఉపశమనం

జలుబు, సైన్‌ఫ్లూ వంటి జ్వరాలు తగ్గి శ్వాసకోశ సమస్యలు తగ్గతాయి.

- కొన్ని తులసి ఆకులను నీటిలో మరిగించి ఆ ద్రవాన్ని పుక్కిలించినా, సేవించినా గొంతునొప్పి, మంట తగ్గిపోతాయి.
- తులసి ఆకులను రసంగా చేసిన దానికి తేనెను కలిపి సేవిస్తే కొద్ది రోజుల్లోనే కిడ్నీ స్టోన్స్ కరిగిపోతాయి.
- రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించంలో, గుండె జబ్బులు రాకుండా చూడడంతో తులసి ఆకులు బాగా పనిచేస్తాయి.
- నిత్యం 10 నుంచి 12 తులసి ఆకులను నమిలి తింటుంటే రక్తం శుద్ధి అవుతుంది. ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలనుంచి విముక్తి పొందవచ్చు.
- నోటిలో పుండ్లు, పొక్కులు ఉంటే తులసి ఆకులను నమిలి తింటే అవి తగ్గుముఖం పడతాయి.
- కీటకాలు, పురుగులు కుట్టినప్పుడు ఆ ప్రదేశంలో కొద్దిగా తులసి ఆకుల రసం రాస్తే అక్కడ ఏర్పడే మంట, దురద, నొప్పి తుగ్గుతుంది.
- ఎండిన తులసి ఆకులను చూర్ణంచేసి ఆవనూనే కలిపి పేస్ట్‌లా తయారు చేసి దంతాలను తోముకుంటే అన్నిదంత సమస్యలు, చిగుళ్ళ బాధలు తొలగిపోతాయి.
- తులసి ఆకుల పొడి, శాండల్‌వుడ్ పౌడర్‌ను కలిపి నుదుటిపై రాస్తే తలనొప్పి తగ్గుతుంది.



ఆంధ్రజ్యోతి



గోల్డ్ అండ్ కార్ రేస్

పాఠకులకు 15వ వార్షికోత్సవ పురస్కారం

తెలుగునాట రెండు రాష్ట్రాలలోని ఆంధ్రజ్యోతి పాఠకులకు, సరికొత్త పాఠకులకు

కోటి రూపాయల బహుమతులు

మా అక్షరం మీ ఆయుధం అంటూ 2002 అక్టోబరు 15న పునఃప్రారంభమై ప్రజల ముందుకు వచ్చింది మీ ఆంధ్రజ్యోతి, జనాదరణే తన ఊపిరిగా 15 ఏళ్ళు పూర్తి చేసుకుని మరో మైలురాయిని అధిగమిస్తోంది మీ ఆంధ్రజ్యోతి. దమ్మున్న వార్తలు... సప్త వర్ణాల పేజీలు...తెలుగునాట రెండు రాష్ట్రాలలో 19 యూనిట్లు.. చెన్నయ్, బెంగళూరులతో కలిపి 21 యూనిట్లు.. నానాటికీ పెరుగుతున్న పాఠకుల సంఖ్య.. ఇవన్నీ మీ ఆదరణతోనే సాధ్యమయ్యాయి. ఇన్నీ ఇచ్చిన పాఠకులకు ఎన్నో కానుకలు అందించేందుకు 15వ వార్షికోత్సవ శుభవేళ ఆంధ్రజ్యోతి మీ ముంగిటికి వస్తోంది. కోటి రూపాయల విలువైన బంగారం, కార్లు మరియు గృహోపకరణాలను బహుమతులుగా అందిస్తోంది. మరెందుకు ఆలస్యం? అందుకోండి.

కన్సొలేషన్ బహుమతులు

రూ. 2000 విలువగల గృహోపకరణాలు

హైదరాబాదు 300, విజయవాడ 150, గుంటూరు 150, బెంగళూరు 50, చెన్నై 50, మిగతా 16 యూనిట్లకు 100 చొప్పున, మొత్తం కన్సొలేషన్ బహుమతులు (2300 మందికి)

ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలకు రెండు బంపర్ బహుమతులు:

మారుతి స్విఫ్ట్ ఎల్.ఎక్స్.ఐ (ఓ) రెండు కార్లు

ప్రతి యూనిట్‌కి:

మొదటి బహుమతి:	20 గ్రాముల బంగారం (ఒకరికి)
రెండవ బహుమతి:	10 గ్రాముల బంగారం (ఒకరికి)
మూడవ బహుమతి:	5 గ్రాముల బంగారం (6 గురికి)
	(మొత్తం 1140 గ్రాముల బంగారం)

ఈ బహుమతులు అందుకోవాలంటే...

- 1 డిసెంబర్ 2017 నుండి 28 ఫిబ్రవరి 2018 వరకు మీరు ఆంధ్రజ్యోతి పాఠకులై ఉండాలి.
- డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఈ మూడు నెలల కాలంలో ఆంధ్రజ్యోతి నెలకు 3 కూపన్లు చొప్పున ప్రచురిస్తూ వస్తుంది.
- మీరు చేయాల్సిందల్లా ప్రచురించిన ఆ కూపన్లలో మీ పేరు, అడ్రస్ రాసి, మాకు పోస్ట్ చేయటమే!
- జిల్లా టాబ్లాయిడ్స్‌లో నెలకు మూడు సార్లు ఆంధ్రజ్యోతి ఎంపిక చేసిన రోజుల్లో కూపన్లు ప్రచురిస్తుంది. కూపన్లు ఏ రోజు ప్రచురించేదీ ముందుగా వెల్లడించటం జరుగదు. నెలలో ప్రచురించే 3 కూపన్లనూ ఒక సెట్‌గా పరిగణిస్తాం.
- మూడు నెలల్లోనూ ప్రచురించిన మొత్తం 9 కూపన్లూ అంటే 3 సెట్లూ పంపి, మూడు అవకాశాలను చేజిక్కించుకోండి. ఈ 3 సెట్లూ 10 మార్చి 2018 నాటికి స్థానిక ఆంధ్రజ్యోతి కార్యాలయానికి పోస్టుద్వారా గాని, నేరుగా గాని అందజేయవచ్చు.



తెలుగునాట రెండు రాష్ట్రాల యూనిట్లలో 2454 మంది విజేతలలో మీరూ ఒకరు ఎందుకు కాకూడదు?

మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి.

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, హౌజింగ్ బోర్డ్ ఏరియా, మానేర్ హనుమాన్ టెంపుల్ దగ్గర, బైపాస్ రోడ్, కరీంనగర్. 505001. BM సెల్ : 9985411271, ACM సెల్ : 9985411274

రక్త సంబంధాలు



Panditi
Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెప్పుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు సోదరి కొడుకు - మేనల్లుడు
సోదరి కూతురు - మేనకోడలు
చెప్పుతున్న వ్యక్తి సోదరుడి కుమారుడు - మేనల్లుడు
స్త్రీ అయినప్పుడు సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?
ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు
సమాధానం : (బి)
వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెప్తున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్
సమాధానం : (డి)
వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్
నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?
ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు
సమాధానం : (ఎ)
వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెప్తున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ
సమాధానం : (బి)
వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెప్తున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు
సమాధానం : (సి)
వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెప్పుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు
సమాధానం : (ఎ)
వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెప్తున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె
సమాధానం : (సి)
వివరణ :ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెప్తున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు
సమాధానం : (డి)
వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెప్తున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?
ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు
సమాధానం : (బి)
వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018
ఫిల్మ్ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.
టీవీ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

(Dwaraka) https://t.me/telugudailynews

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots

Jr. Inter Botany

are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



Y.Somaprasad Reddy
Senior Faculty

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

(Dwaraka) https://t.me/telugudailynews

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

(Dwaraka) https://t.me/telugudailynews

నూతన సంవత్సర శుభాకాంక్షలతో..
మీ సొంత ఇంటి కలకు ఇక ఆలస్యం ఎందుకు!

కేవలం 13.99* లక్షలకే
సాయి సుధ బిల్డర్స్ & డెవలపర్స్
SAI SUDHA
గద్దరాగడి, మంచిర్యాల
సెల్: 9603969006, 7386845434, 8008023148, 7013889248
Email id: saidudhabuilders@gmail.com

కొత్త సంవత్సరంలో కొంగొత్త ఆశలు..

- ఉపాధిపై నిరుద్యోగుల గురి
- డబుల్ బెడ్ రూం ఇళ్లపై పేదల కోటి ఆశలు
- వేతన సవరణకు ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూపు
- పదవులపై రాజకీయ నేతల్లో సమీకరణాలు
- అంబరాన్నంటిన న్యూ ఇయర్ వేడుకలు

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల):

కొత్త సంవత్సరం తమ ఆశలు, ఆశయాలు నెరవేరాలని జిల్లావాసులు కోరుకుంటున్నారు. నిరుద్యోగులు ప్రభుత్వం ప్రకటించిన వేలాది ఉద్యోగాలపై గురి పెట్టి సంపాదించాలనే ఆశయం నెలకొంది. ఉద్యోగుల్లో మంచి వేతన సవరణ జరుగుతుందని ఆశపడుతున్నారు. బదిలీలు, ప్రమోషన్‌లు, పోస్టింగ్‌లు లాంటివి ఆశిస్తున్నారు. మరోవైపు వ్యసనాల నుంచి కనీసం ఈ ఏడాదైనా దూరంగా ఉండాలని కొందరు ప్రమాణాలు చేస్తున్నారు.

రాజకీయ నేతల్లో పదవులు వస్తాయనే ఆశ

రాజకీయ పార్టీల నేతల్లో పార్టీ పదవులు అధికార టీఆర్‌ఎస్ పార్టీకి సంబంధించి నామినేటెడ్ పదవులు వస్తాయని ఆశపడుతున్నారు. ప్రతిపక్ష పార్టీలలో కీలకంగా ఉండి రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశపడుతున్న వారూ ఉన్నారు. 2017లో మంచిర్యాల జిల్లాకు సంబంధించి ముగ్గురికి మాత్రమే టీఆర్‌ఎస్‌లో మంచి పదవులు లభించాయి. ఇంకా కొన్ని కార్పోరేషన్ చైర్మన్‌ల పదువులతో పాటు డైరెక్టర్ల పదవులు భారీగా ఖాళీ ఉన్నాయి. కొత్త సంవత్సరంలో సంక్రాంతికి ముందు లేదా తరువాత తమకు పదవులు వస్తాయని టీఆర్‌ఎస్ శ్రేణులు ఆశపడుతున్నారు.

అభివృద్ధిపె ఆశలు

2017లో జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గాలలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్‌ల పరిస్థితి అలాగే ఉంది. హరితహారంలో భారీగా మొక్కలు నాటినప్పటికీ అందులో 20 శాతం కూడా మిగలలేదు. మంచిర్యాల కేంద్రంలో రాళ్లవాగు ప్రక్షాళన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంలా ఉండిపోయింది. మంచిర్యాలకు 2టౌన్ పోలీస్‌స్టేషన్ సైతం ఇంకా ఏర్పాటు చేయలేదు. మంచిర్యాల ఏరియా ఆసుపత్రి జిల్లా ఆసుపత్రిగా ప్రమోట్ చేస్తామన్నారు. అది నెరవేరలేదు. నేటికి కనీసం కలెక్టర్ కార్యాలయం నిర్మాణానికి స్థలం కూడా చూడలే ని పరిస్థితి ఉంది. మంచిర్యాల లాంటి పట్టణంలో 2017 ఏడాదంతా తలాపున గోదావరి ఉన్నా జనం మంచి నీటి కటకట ఎదుర్కొంటునే ఉన్నారు. కనీసం 2018లోనైనా మంచి నీటి సమస్య తీరుతుందని, అలాగే ప్రాజెక్టులు పూర్తయి వ్యవసాయానికి గొల్లవాగు, నీల్వాయివాగు, ర్యాలీవాగు లాంటి ప్రాజెక్టుల నుంచి నీరు వస్తాయని రైతులు ఆశిస్తున్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ యువకులు ఈసారైనా రుణాలు తమకు న్యాయంగా లభిస్తాయని ఆశిస్తున్నారు. అవినీతి అక్రమాలు లేని 2018 సంవత్సరం కావాలని ప్రతీ ఒక్కరు కోరుకుంటున్నారు. అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రజా ప్రతినిధులు కృషి చేస్తారని అందరు ఆశిస్తున్నారు.

మహిళలపై దౌర్జన్యాలు ఆగాలని...

జిల్లాలో మహిళలపై దౌర్జన్యాలు, వివాహిత హత్యలు 2017లో పెరిగిపోయాయి. పాత సంవత్సరం చివరి రోజైన ఆదివారం సీసీసీ ప్రాంతంలో ఓ భర్త భార్యను, కొడుకును దారుణంగా గొంతు కోసి హత్య చేశాడు. ఇలాంటి సంఘటనలు 2018 సంవత్సరంలోనైనా మహిళలకు రక్షణ కల్పించాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు
మంచిర్యాల జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...
హైదరాబాద్ (నారాయణగూడ) శ్రీబాలాజీ స్వీట్‌హౌజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛమైన నేతి మిఠాయి బండార్
శ్రీ MAHALAXMI SWEET HOUSE
మహేశ్వరి మెడికల్ ప్రక్కన, మెయిన్‌రోడ్, మంచిర్యాల
ఫోన్ : 08736-253100, సెల్ : 7032703100
మా ప్రత్యేకతలు : స్వచ్ఛమైన నేతి మిఠాయి ఖాజా మరియు భాదాం స్వీట్స్, బెంగాలీ స్వీట్స్, రకరకాల నమ్‌కీన్స్, మ్యారేజీలు, శుభకార్యములకు ఆర్డర్‌పై స్వీట్లు సప్లై చేయబడును.

నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018

నెన్నెల మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. శుభాకాంక్షలతో..

గడ్డం, కళ్యాణి, ఎంపిపీ, నెన్నెల
గడ్డం భీమాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు


నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018

నెన్నెల మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. శుభాకాంక్షలతో..

ఎండీ ఇబ్రాహీం, మండల కో-ఆప్షన్ సభ్యుడు, నెన్నెల
ఎండీ అస్మా, సర్పంచ్, నెన్నెల


నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018
భీమిని మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, అన్నీ పార్టీల నాయకులకు, రైతులకు, విద్యార్థులకు, యువకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.
శుభాకాంక్షలతో...
కర్రె శంకర్, పీఏసీఎస్ చైర్మన్, భీమిని
అనీష్, వైద్యుడు భీమిని
నరేష్ గుప్తా, వైద్యుడు భీమిని
ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, భీమిని

రైతుల దీక్షకు కోదండరాం సంఘీభావం

భీమారం, డిసెంబర్31: భీమారం మండల కేంద్రంలో గత 80 రోజులుగా దీక్ష చేస్తున్న రైతులను జేఏసీ చైర్మన్ కోదండరాం ఆదివారం కలుసుకొని సంఘీబావం తెలిపారు. రైతులు తమ సాధక బాధకాలను కోదండరాంకు విన్నవించగా సమస్యలను విన్న ఆయన అనంతరం మాట్లాడుతూ రైతులు న్యాయపోరాటం చేస్తున్న స్పంద కరువవడం సోచనీయమన్నారు. అనుభవిస్తున్న భూమికి హక్కులను కాలరాసే అధికారం ఎవరికి లేదని రికార్డుల్లో తప్పు జరగడాన్ని గుర్తించకపోవడం బాధ్యత రాహిత్యమన్నారు. దీనిపై న్యాయం జరిగేంత వరకు రైతులకు అండగా ఉంటామన్నారు. త్వరలోనే జాయింట్ కలెక్టర్‌తో సమావేశమై సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రొఫెసర్ కోదండరాం వెంట గురిజాల రవీందర్‌రావు, బాబన్న, దుర్గం నరేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్‌రావు, కొమ్ము అశోక్ యాదవ్, ప్రకాష్‌రెడ్డి, గాలిపెల్లి భూషన్, కోట శ్రీరాములు, శంకర్, తదితరులు ఉన్నారు.



దీక్ష శిబిరంలో రైతులతో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ కోదండరాం

నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018
భీమిని మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, అన్నీ పార్టీల నాయకులకు, రైతులకు, విద్యార్థులకు, యువకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.
శుభాకాంక్షలతో...
విజయ్, వ్యవసాయాధికారి, భీమిని
పోచన్న, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, భీమిని
రాంమనోహర్, ట్రాన్స్కో ఏఈ, భీమిని
కట్కూరి శేఖర్ రెడ్డి, ఎస్సై, భీమిని

నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018

కన్నెపల్లి మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, రైతులకు, విద్యార్థులకు, యువకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. శుభాకాంక్షలతో..

సుంకరి తిరుపతి (టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్, కన్నెపల్లి)
ఒడ్డేటి అశోక్ (నాయకనిపేట సర్పంచ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, కన్నెపల్లి)
జిల్లెల అశోక్ గౌడ్ (వీరాపూర్ సర్పంచ్)
మెకార్తి రేణుక (రెబ్బన సర్పంచ్)
వడే భాగ్యలక్ష్మీ (మెట్టుపల్లి సర్పంచ్)
బోనగిరి నిరంజన్ గుప్తా
మెకార్తి మల్లయ్య (టీఆర్ఎస్ నాయకులు, రెబ్బన)
శుభాకాంక్షలతో... సుంకరి తిరుపతి (టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్, కన్నెపల్లి)
ఒడ్డేటి అశోక్ (నాయకనిపేట సర్పంచ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, కన్నెపల్లి)
జిల్లెల అశోక్ గౌడ్ (వీరాపూర్ సర్పంచ్), మెకార్తి రేణుక (రెబ్బన సర్పంచ్), వడే భాగ్యలక్ష్మీ (మెట్టుపల్లి సర్పంచ్),
బండా గణేష్ (టీఆర్ఎస్ నాయకులు, కన్నెపల్లి), పుల్లూరి అశోక్ (బెల్లంపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్, కన్నెపల్లి)
మెకార్తి మల్లయ్య (టీఆర్ఎస్ నాయకులు, రెబ్బన)

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజూ... క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018

నెన్నెల మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. శుభాకాంక్షలతో..

కొడిపె భారతి, జడ్పీటీసీ

పంజాల సాగర్‌గౌడ్, సర్పంచ్, నందులపల్లి

గడ్డం తిరుపతిగౌడ్, సర్పంచ్, గొళ్లపల్లి

అర్కాల హేమలత, సర్పంచ్, ఆవడం

ఊరగొండ స్వప్న, సర్పంచ్, కుశ్నపల్లి

జి. సుమలత, సర్పంచ్, మైలారం

'నేడు కార్మికులకు ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్ పత్రాల అందజేత'

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గను లు, డిపార్టుమెంట్లపై కార్మికులకు ఎస్ఎల్‌పీ ప్రమోషన్ పత్రాలను సోమవారం అందజేయనున్నట్లు శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. ఆదివారం ఆయన శ్రీరాం పూర్‌లో విలేకరులతో మాట్లాడారు. శ్రీరాంపూర్ ఏరియాలోని 989మంది కార్మికులకు ఎస్ఎల్‌పీ ప్రమోషన్లకు అ ర్హత సాధించారని, వారికి గనులు, డిపార్టుమెంట్లపై అం దజేస్తామని పేర్కొన్నారు. డిపార్టుమెంట్‌లో 47, సీఎస్‌సీలో 12, ఐకే-1ఏలో 81, ఆర్కే-5లో 133, ఆర్కే-6లో 95, ఆర్కే-7లో 126, ఆర్కే-8లో 51, ఆర్కెన్యూటెక్‌లో 206, ఎ స్సార్పీ-1లో 51, ఎస్సార్పీ-3లో 155, ఓసీపీలో 19మందికి ఎస్ఎల్‌పీ ప్రమోషన్ పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.

సింగరేణికే తలమానికం శ్రీరాంపూర్ భూగర్భ గనులు

● మూడేళ్ళుగా లక్ష్యాలను అధిగమిస్తూ నష్టాల నుంచి లాభాల్లోకి ● 54.8లక్షల టన్నుల లక్ష్యం అధిగమించడానికి చర్యలు

శ్రీరాంపూర్, డిసెంబరు 31: సింగరేణి కాలరీస్‌లో భూగర్భ గనులకు ఇక స్థానం లేదని, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులతోనే సంస్థకు భవిష్యత్తు ఉందని అధికారులు ఉపరితల గనుల వైపు పరుగెడుతూ ప్రారంభిస్తున్న తరుణంలో శ్రీరాంపూర్ ఏరియాలోని ఎనిమిది భూగర్భ గనులు మూడేళ్ళుగా లక్ష్యాలను అధిగమిస్తూ భారీ నష్టాల నుంచి లాభాల వైపు దూసుకెళ్తున్నాయి. ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులకు ధీటుగా ఉత్పత్తి సాధిస్తూ భూగర్భ గని కార్మికులు తన సంస్థ రక్షణలో ముందడుగు వేస్తున్నారు. భూగర్భ గనులతోనే దీర్ఘకాలిక భవిష్యత్తు ఉంటుందని, లాభాలు సాధించవచ్చని, ఉపరితల గనులు పరిమిత కాలంలో మూతపడుతాయని, భవిష్యత్తు ఉండదని నిరూపిస్తున్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో 8 భూగర్భ గనులు, ఒక ఓపెన్‌కాస్టు గని ఉండగా, ఏరియాలో 11,850మంది కార్మికులు పని చేస్తున్నారు. సింగరేణి వ్యాప్తంగా భూగర్భ గనులు అధికంగా శ్రీరాంపూర్‌లోనే ఉండటం గమనార్హం. ఇక్కడి భూగర్భ గనులు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తూ సంస్థకు భవిష్యత్తు తమదేనని నిరూపిస్తున్నాయి. ఏరియాలోని ఆర్కే-7గనిలో 2014-15సంవత్సరంలో 4లక్షల టన్నులకు గానూ 4.46లక్షల టన్నులు(111.5శాతం)సాధించారు. 2015-16లో 112శాతం, 2016-17లో 103శాతం, ఈ యేడాది డిసెంబర్ నాటికి 100శాతం ఉత్పత్తి సాధించి ఉత్తమ గనిగా ఎంపికైంది. సింగరేణిలోనే మెగా మైన్‌గా రూపుదిద్దుకున్న ఈ గనిలో 1,545 మంది కార్మికులు పని చేస్తుండగా, పది ఎస్‌డీఎల్ యంత్రాలు నడుస్తున్నాయి. ఆర్కే-5 గని వంద శాతం ఉత్పత్తితో 2014-15లో 111శాతం, 2015-16లో 117శాతం, 2016-17లో 185.4శాతం ఉత్పత్తి సాధించి ఈ యేడాది డిసెంబర్ 111.5శాతంతో ముందుంది. ఇంకా మూడు నెలలు ముందుండగానే వార్షిక లక్ష్యాలను సాధించిన గనిగా రికార్డుకు ఎక్కింది. సింగరేణిలోనే అత్యధిక మానవ వనరులు గల ఆర్కే-6గనిలో 1637మంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ సంవత్సరం 2017లో 3,15,800టన్నుల ఉత్పత్తికి గానూ ఇంకా మూడు నెలలు ఆర్థిక సంవత్సరం మిగిలి ఉండగానే 3,52,127టన్నుల ఉత్పత్తి(111.5 శాతం) సాధించారు. మూడేళ్ళుగా 2014-15లో 106శాతం, 2015-16లో 163శాతం, 2016-17లో 118శాతం సాధించారు. ఎస్సార్పీ-1గనిలో అత్యధిక గ్రేడియట్ గనిలో కఠినమైన పని స్థలాలు ఉన్నప్పటికీ మూడేళ్ళుగా రికార్డులతో ఉత్పత్తి సాధిస్తుంది. 2014-15లో 105.1శాతం, 2015-16లో 100.5శాతం, 2016-17లో 102శాతం సాధించింది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 130.4శాతంతో ముందంజలో ఉంది. ఈ గనిలో 852మంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 1,17,644టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించారు. ఐకే-1ఏ గని మూడు సంవత్సరాలుగా వంద శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తుంది. ఈ సంవత్సరం డిసెంబరు నాటికి 104 శాతం ఉత్పత్తి సాధించింది. ఈ గనిలో ఆరు ఎస్‌డీఎల్ యంత్రాలు ఉండగా, 986 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఎస్సార్పీ-3, 3ఏ గని లో 1351మంది కార్మికులు పని చేస్తుండగా ఐదు ఎస్‌డీ ఎల్ యంత్రాలు ఉన్నాయి. ఈ గని 2014-15లో 116.4శాతం, 2015-16లో 101.8శాతం, 2016-17లో 100.2శాతం ఉత్పత్తితో ముందుకు సాగుతోంది. ఈయేడాది డిసెంబరు నాటికి 100.4శాతంతో ముందుంది. ఆర్కెన్యూటెక్ గని 2014-15లో 100.3శాతం, 2015-16లో 78.1శాతం, 2016- 17లో 101.2శాతం, ఈ యేడాది డిసెంబర్ నాటికి 87.9శాతంతో ముందుంది. ఈ గనిలో 1505మంది కార్మికులు పని చేస్తుండగా, 12ఎస్‌డీఎల్ యంత్రాలతో ఉత్పత్తి సాధిస్తున్నారు.



ఎస్సార్పీ-1గని ముఖద్వారం



ఆర్కే-5గని ముఖద్వారం

భౌగోళిక పరిస్థితులు అనుకూలంగా లేక మూసివేయడానికి యాజమాన్యం నిర్ణయించిన ఆర్కే-8గని సైతం మూడేళ్ళుగా లక్ష్యాలను అధిగమిస్తూ ప్రమాద రహిత ఉత్పత్తితో ముందుకు సాగుతోంది. లక్ష్యాలను అధికమించడంతో మరో పదేళ్ళ జీవితకాలాన్ని పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు. 804మంది కార్మికులతో ఈ గని ఉత్పత్తి సాధిస్తున్నది. 2017డిసెంబర్ నాటికి 18,18,785టన్నులకు 18,61,014టన్నులతో 102శాతం ఉత్పత్తి సాధించింది. ఈ యేడాది వరకు శ్రీరాంపూర్ ఏరియాలో 1044మంది కార్మికులకు ఎస్ఎల్‌పీ పదోన్నతులు కల్పించారు.

భూగర్భ గనులతోనే సింగరేణికి భవిష్యత్తు..

● శ్రీరాంపూర్ జీఎం సుభాని

యాంత్రీకరణతో ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులతోనే సంస్థ ముందుకు సాగుతుందని అధికారులు నిర్ణయించిన తరుణంలో శ్రీరాంపూర్ ఏరియా కార్మికులు భూగర్భ గనుల్లోనూ లక్ష్యాలు అధికమిస్తూ సంస్థకు భవిష్యత్తు తమ గనులే అంటూ నిరూపించారు. సమష్టి కృషి, సంస్థ పట్ల అంకితభావం, ఉద్యోగ భద్రత ముడిపడి ఉంది.

2018లోనైనా 'కారుణ్యం' కనికరించేనా.?

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల డిసెంబరు 31: 2017 అక్టోబర్ నుంచి అమలవుతాయనుకున్న మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా కారుణ్య నియామకాలు ఇప్పటికీ అమలు కాలేదు. దీనికి తోడు మారుపేర్లతో ఉన్న కార్మికుల పేర్లను మార్చే ప్రక్రియ, ఇళ్లకు ఏసీ కనెక్షన్‌లు, సొంత ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 10 లక్షల వడ్డీ లేని రుణం, లాంటివి ఏవీ అమలు కాలేదు. ఒక ఏసీ అమర్చుకోవడానికి మాత్రం సర్క్యులర్ జారీ అయింది. దీంతో 2018లోనైనా కారుణ్య నియామకాలు జరుగుతాయని, సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీపై కార్మికుల పిల్లలు ఆశలు పెట్టుకున్నారు. కారుణ్య నియామకాలు ప్రారంభమై ఉంటే నూతన సం వత్సరం బాగుండేదని కార్మికులు పేర్కొంటున్నారు. బొగ్గు గని కార్మికుల పిల్లలు ప్రధానంగా కారుణ్య ఉద్యోగాల కోసం ఆశతో ఉన్నారు.

● 2017లో జరిగిన ప్రయోజనాలపై సంతోషం..

పదో బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందం పూర్తయి కొత్త జీతం పొందుతుండడం, అలాగే లాభాలలో వాటా బోనస్‌ను సీఎం కేసీఆర్ 25 శాతానికి పెంచడం, పండగ అడ్వాన్స్‌ను పెంచి ఇవ్వడం, కొత్తగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి నాడు జీతంతో కూడిన సెలవు దినాన్ని ప్రకటించారు. అలాగే సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్‌కు ఆప్షనల్ పేయిడ్ హాలిడేలను ప్రకటించడం, కొత్తగా 12 బొగ్గు బావులను ప్రారంభించడానికి నిర్ణయం తీసుకున్నారు. హరిత హారం పేరిట కోటి మొక్కలను నాటి వాటిని పరిరక్షించే పనిని చిత్తశుద్ధితో చేయడం, కార్మికులకు ప్రమోషన్‌లు, ఇతర ఉద్యోగులకు ప్రమోషన్‌లు, అధికారులకు ప్రమోషన్‌లు కల్పించడం, కొత్తగా మందమర్రి ఓపెన్‌కాస్టు గనిని ప్రారంభించడం, సింగరేణి యాజమాన్యం ద్యోగ మేళాలు ఏర్పాటు చేసి వివిద ప్రైవేట్ సంస్థలలో 8 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించింది. అంతేకాకుండా 12 వేల మందికి స్వయం ఉపాధిశిక్షణ ఇప్పించడం, క్యాంటీన్‌లను 24 గంటలు ఉంచడానికి అంగీకరించడం, అందులో కార్మికుల కోరిక మేరకు మెనూను ఏర్పాటు చేయడం లాంటి వాటి వల్ల కార్మికులకు ప్రయోజనం చేకూరింది. దీని వల్ల కొంత సంతోషంగా కూడా ఉన్నారు. కొన్ని కోర్సులకు సంబంధించి కార్మికుల పిల్లలకు మొత్తం ఫీజును సింగరేణి చెల్లించడానికి నిర్ణయం తీసుకోవడంతో పాటు కార్మికుడి తల్లితండ్రులకు కార్పొరేట్ వైద్యానికి అయ్యే ఖర్చును భరించడం లాంటి వాటి వల్ల కార్మికులు సంతోషంగా ఉన్నారు.

సెలవుల వినియోగంపై ఉత్తర్వులు జారీ

శ్రీరాంపూర్, డిసెంబర్ 31: సింగరేణి కాలరీస్‌లో కార్మికులకు సెలవులు నిల్వ చేసుకోవడం, జాతీయ పండుగ సెలవులను వినియోగించడంపై యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అన్ని ఏరియాల జీఎంలకు ఉత్తర్వులు అందాయి. వార్షిక సెలవులు 1952నాటి గనుల చట్టం ప్రకారం కొనసాగుతాయని యాజమాన్యం పేర్కొంది. 150 అర్జిత సెలవులు నిల్వ చేసుకోవడం, ప్రతి సంవత్సరం ఉద్యోగులు 15 ఆర్థిక సెలవులను నగదుగా మార్చుకోవడం కోసం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పదవీ విరమణ, వీఆర్ఎస్, చనిపోయిన కార్మికులకు 150కి మించకుండా ఉన్న ఆర్జిత సెలవులను నగదుగా చెల్లిస్తారు. ఏడాదికి 15చొప్పున ఇచ్చే సిక్ లీవులను అమలు చేస్తారు. వీటిని 120రోజుల వరకు నిల్వ చేసుకునే వెసులుబాటు కల్పించారు. ప్రతియేటా 11చొప్పున క్యాజువల్ లీవులు ఇస్తారు. ఒకసారికి వరుసగా నాలుగు రోజుల వరకు క్యాజువల్ లీవులు మంజూరు చేసే పద్ధతిని కొనసాగిస్తారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న వేతనంతో కూడిన సెలవు, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పర్వదినాల్లో ఆప్షన్ పద్ధతిన వేతనంతో కూడిన సెలవు అమలు చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

'కార్మికుల సంక్షేమమే ధ్యేయం'

తాండూర్, డిసెంబర్ 31: కార్మికులు, ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా సింగరేణి యాజమాన్యం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని బీపీఏ ఓసీ-2 ఎక్స్‌టెన్షన్ మేనేజర్ ఎల్.రమేశ్ అన్నారు. ఆదివారం బీపీఏ ఓసి-2 ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు వద్ద సింగరేణి యాజమాన్యం రూపొందించిన వార్షిక క్యాలెండర్-2018ను కార్మికులకు ఉద్యోగులకు పంపిణీ చేశారు. అనంతరం ఎలక్ట్రీషియన్ టి.జ్ఞానదేవస్వామి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రక్షణ అధికారి జనార్దన్, డిప్యూటీ మేనేజర్ కట్ల శ్రీనివాస్, సంక్షేమాధికారి శ్రీరాముల శ్రీకాంత్, టిబిజికెఎస్ నాయకుడు కొండు సత్తయ్య పాల్గొన్నారు.

విధాన నిర్ణయాలు తీసుకోవడంలో యాజమాన్యం విఫలం

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం విధానపర నిర్ణయం తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందిందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గట్టయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచకపోవడం వల్ల బొగ్గు ఉత్పత్తి, పెంచేందుకు భూగర్భ గనులు, ఓసీపీలు ప్రారంభించడంలో జాప్యం జరుగుతుందని పేర్కొన్నారు.

అనంతరం అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు, కార్మికలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఇరుగు.. పొరుగు..

ఓపెన్‌కాస్ట్ వైపు అడుగులు..

గణపురం, డిసెంబర్ 31: కాకతీయ లాంగ్‌వాల్ ప్రాజెక్టు విస్తరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం ఓపెన్‌కాస్టు గనుల వైపు అడుగులు వేస్తోంది. ఇప్పటికే భూపాలపల్లి కోల్‌బెల్ట్ ప్రాంతంలో అతి పెద్ద గనిగా కేఎల్‌పీ అవతరించింది. ప్రస్తుతం పరుశురాంపల్లి, బీటీ రోడ్డు నుంచి మాధవరావుపల్లి సమీపంలో ఉన్న కేఎల్‌పీ 7వ గని వరకు రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కేఎల్‌పీ భూగర్భ గనులను కొంతకాలం పాటు కొనసాగించి. అనంతరం ఓపెన్‌కాస్ట్ గనులను కొనసాగించాలనే ఉద్దేశంతో రాళ్ళ వాగు వద్ద సింగరేణి యాజమాన్యం తాత్కాలిక వంతెనను నిర్మిస్తుంది. రోడ్డు పనులు పూర్తై వాహనాల రాకపోకలు పెరిగే క్రమంలో భారీ వంతెన నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మాధవరావుపల్లి తరలింపు కూడా వేగవంతమైంది. రోడ్డు నిర్మాణం, గ్రామ తరలింపు ప్రక్రియ పూర్తయితే 2018 డిసెంబర్ నాటికి కేఎల్‌పీ ఓపెన్‌కాస్ట్ గనులకు శ్రీకారం చుట్టేందుకు యాజమాన్యం సిద్ధం అవుతోంది.

కొత్త సంవత్సరంలో మరిన్ని విజయాలు, సంక్షేమం

● సీఎండీ ఎన్ శ్రీధర్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల డిసెంబరు 31 : కొత్త సంవత్సరం 2018లో మరిన్ని విజయాలను సింగరేణి సంస్థ సాధించనుందని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నామని సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ తెలిపారు. ఇక్కడ విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో సింగరేణి ప్రగతి పథంలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారులకు, వారికి వెన్నుదన్నుగా నిలిచి సహకరిస్తున్న వారి కుటుంబీకులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న సంవత్సరంలో సింగరేణియులందరూ సంక్షేమ ఫలాలు అందుకొంటూ సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని అభిలాషించారు. సింగరేణి సంస్థ గడిచిన మూడేళ్లలో సగటున 7 శాతం వృద్ధి రేటుతో పురోగమిస్తున్నదని, ఇదే విధంగా సంక్షేమంలో కూడా మునుపెన్నడూ లేని విధంగా అనేక కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. కొత్తగా 12 గనులు రానున్నాయని, రానున్న ఐదేళ్ల కాలంలో సింగరేణి 850 లక్షల టన్నుల లక్ష్యాన్ని చేరుకోనుందని తెలిపారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కూడా అత్యుత్తమ పీఎల్ఎఫ్ సాధిస్తూ డిసెంబర్ నెలలో జాతీయ స్థాయిలోనే నాలుగో స్థానం సాధించడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా విశేష కృషి చేస్తున్న సింగరేణి కార్మికులు, అధికారులు సిబ్బందికి సీఎండీ అభినందనలు తెలియజేశారు. బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తి ద్వారా బంగారు తెలంగాణ నిర్మాణానికి ప్రతీ సింగరేణియుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాగా పనిచేయడం ద్వారానే మూడేళ్ల కాలంలో అత్యధిక లాభాలు అర్జించామని, ఇదే ఒరవడి కొనసాగిస్తు మార్చి నాటికి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, తద్వారా మంచి సంక్షేమ ఫలాలు అందుకోవాలని ఆయన సింగరేణియులకు విజ్ఞప్తి చేశారు.



సీఎండీ ఎన్ శ్రీధర్

(Dwaraka) https://t.me/telugudailynews

పాఠశాలకు బెంచీలు మంజూరు

మందమర్రి రూరల్, డిసెంబర్31 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ బెంచీలను మంజూరు చేసిందని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మద్ది శంకర్ తెలిపారు. పట్టణాల్లోని జిల్లా పరిషత్ ఒర్రగడ్డ పాఠశాలకు 50 బెంచీలు, ఫిల్టర్ బెడ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు 60బెంచీలు, కేకే1 వద్ద ఉన్న ప్రైమరీ పాఠశాలకు 25బెంచీలు, వెంకటాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 25బెంచీలను మంజూరు చేసినట్లు ఆయ న తెలిపారు. వారం రోజుల్లోగా వాటిని పాఠశాలలకు అందజేయనున్నట్లు తెలిపారు. బెంచీలు మంజురు చేసిన వివేక్ వెంకటస్వామికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఏబీవీపీ కన్వీనర్‌గా శ్రావణ్....

చెన్నూర్, డిసెంబర్ 31: చెన్నూర్ ఏబీవీపీ భాగ్ కన్వీనర్‌గా కొండు శ్రావణ్‌కుమార్‌ను నియమించినట్లు జిల్లా కన్వీనర్ అశ్వినిరెడ్డి తెలిపారు. మంచిర్యాలలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శ్రావణ్‌కుమార్‌ను ఎకగ్రీవంగా ఎన్నుకునట్లు ఆయన తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

అథ్లెటిక్స్ జట్ల ఎంపిక పోటీలు...

చెన్నూర్, డిసెంబర్ 31: స్థానిక సేజ్ ఉన్నత పాఠశాల వారి సౌజన్యంతో మంచిర్యాల, కొమ్రంభీం జిల్లాల సబ్ జూనియర్ అథ్లెటిక్ జట్ల ఎంపిక పోటీలను ఈ నెల 3 న చెన్నూర్ పట్టణంలో గురుకృప స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్ అధ్యక్షులు కారెంగుల రామయ్య తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 10, 12, 14 సంవత్సరాల బాల బాలికలకు ఈ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ఈ నెల 8, 9 న హైదరాబాద్ లో నిర్వహిం చే నాల్గవ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 3న 9 గంటలకు పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

దివ్యాంగులకు సర్కార్ భరోసా

మందమర్రి రూరల్, డిసెంబరు 31 : అన్ని వర్గాల కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం దివ్యాంగులకు కూడా ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు సిద్ధపడింది. సమాజంలో అందరిలా గౌరవంగా దివ్యాంగులు కూడా జీవించాలనే ఉద్దేశంతో వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది. గతంలో దివ్యాంగులను పెళ్లి చేసుకున్న వారికి ఇచ్చే ప్రోత్సాహక బహుమతి రూ. 50 వేల నుంచి రూ. లక్షల వరకు ప్రభుత్వం పెంచింది. ఈ నజరానను పెంచడంపై దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాలు దివ్యాంగులను నిర్లక్ష్యం చేశాయి. ది వ్యాంగులు స్వయం ఉపాధి రుణాల కోసం, బ్యాంకుల చుట్టూ తిరిగినా రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వయం ఉపాధి కోసం యూనిట్ల కోసం సబ్సిడీ రుణాలు అందజేసి ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరుతున్నారు.

ప్రోత్సాహకం పెంచడం ఆనందంగా ఉంది..



ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఆనందంగా ఉంది. గతంలో 50 వేలుగా ఉన్న వివాహ ప్రోత్సాహకాన్ని కేసీఆర్ ప్రభుత్వం లక్ష రూపాయలకు పెంచడం హర్షణీయం. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు. దివ్యాంగులకు స్వయం ఉపాధి కోసం యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి. బ్యాంకర్లు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావాలి. ప్రభుత్వ ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

- పెద్దపల్లి సత్యనారాయణ

ఆదర్శనీయుడు కామబాపు

- నిస్వార్థ జీవి ఆశయాలు కొనసాగించాలి
- టీజేఏసీ చైర్మన్ కోదండరాం

కోటపల్లి, డిసెంబర్31: నిస్వార్థ జీవిగా ఈ ప్రాంతంలో తెలంగాణ ఉద్యమాన్ని కొనసాగించిన కామబాపు ఆదర్శనీయుడని ఆయన ఆశయాలను కొనసాగించాలని టీజేఏసీ చైర్మన్ కోదండరాం అన్నారు. ఇటీవల మృతి చెందిన కోటపల్లి జేఏసీ కన్వీనర్ కామబాపు సంతాప సభను మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం నిర్వహించగా ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరైన కోదండరాం ప్రజలను ఉద్ధేశించి మాట్లాడారు. జేఏసీ కన్వీనర్‌గా కామబాపు, కోటపల్లి, వేమనపల్లి, చెన్నూర్ మండలాల్లో ఉద్యమాన్ని రగిల్చారని ఉద్యమం కన్న ముందు పేద ప్రజల సమస్యలపై పోరాడిన ప్రజల పక్షపాతి బాపన్న అని అన్నారు. నిస్వార్థ జీవిగా ఉద్యమంలో పని చేసిన బాపన్న జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారన్నారు. ఆయన స్పూర్తి, ఆలోచనలు ఆచరణనీయమని తెలంగాణ సాధనే ధ్యేయంగా పోరాడిన బాపన్న కల నిజమైంది కాని ఆయన అనుకున్న ఆశయాలు సిద్దించలేదని బాపన్న కలలు గన్నఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కోటపల్లితో పాటు అన్నారం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాల స్థాపనకు అలుపెరుగని కృషి చేశారన్నారు. హరితహారం పేరుతో ఆదివాసుల భూములు లాక్కోవడం సరికాదని ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములపై ఆదివాసిలకే హక్కు ఉంటుందన్నారు. సంతాప సభలో ప్రభుత్వ తీరుపై మాట్లాడటం సరికాదని, అయినను ఆదివాసులైనందునే వారి సమస్యను ప్రస్తావిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీలు సాగు చేస్తున్న భూములు వారికే దక్కాలని అటవీ హక్కుల చట్టాలకు లోబడి అటవీ అధికారులు వ్యవహరించాలని కోరారు. హరితహారం పేరుతో భూములు లాక్కోవడంపై ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. అంతకుముందు కామబాపు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రవీందర్‌రావు, టీజేఏసీ జిల్లా కన్వీనర్ పొడేటి సంజీవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు శ్యాంసుందర్‌రావు, టీజేఏసీ జిల్లా చైర్మన్ బాబన్న, నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జిమ్మిడి గోపాల్, నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రమేష్, జేఏసీ నాయకులు కోరల్ల నారాయణరెడ్డి, రత్న సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, నరేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీజేఏసీ చైర్మన్ కోదండరాం

చెంతనే నీరున్నా తీరని చింత

- ప్రాణహిత పర్యవేక్షణ కన్వీనర్ కేవీ ప్రతాప్

భీమారం, డిసెంబర్31: భీమారం గ్రామంలో గొల్లవాగు ప్రాజెక్టు చెంతనే ఉన్నా పక్కన ఉన్న చెలిమెలవాగు కొత్త చెరువు కింది ఆయకట్టుకు నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రాణహిత పర్యవేక్షణ కన్వీనర్ కేవీ ప్రతాప్ అన్నారు. ఆదివారం కొత్త చెరు వు కింది ఆయకట్టును పరిశీలించారు. అనంతరం గొల్లవాగు ప్రాజెక్టును సందర్శించి విలేకరులతో మాట్లాడారు. గొల్లవాగు ప్రాజెక్టులో లిఫ్టు ఇరిగేషన్ ద్వారా కొత్త చెరువును నీటితో నింపినట్లయితే సుమారు 500 ఎకరాల భూమి సాగులోకి వస్తుందన్నారు. తక్షణమే ఈ చెరువు కింద భూములను సాగులోకి తీసుకురావడానికి ఇరిగేషన్, ఐడీసీ, ఇరువురు సమన్వయంతో లిఫ్టును ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈయన వెంట రవీందర్‌రెడ్డి, స్థానిక రైతులు కాటారపు హరిబాబు, రాజేశ్వర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, తిరుపతి, సుంకరి నారాయణ, శ్రీనివాస్, రాకేష్, పోటు తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.



బీడు భూములను పరిశీలిస్తున్న కేవీ ప్రతాప్

ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలి

ఆసిఫాబాద్ రూరల్, డిసెంబర్ 31 : ఆర్టికల్ 341ను సవరించి ఎస్సీల వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించేలా చూడాలని కోరుతూ ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావు మాట్లాడుతూ అర్టికల్ 341ను సవరించి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అఖిల పక్షాన్ని వెంటనే ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, వేమునూరి భాస్కర్, కాంపెల్లి రాజలింగు, జంగపెల్లి రామస్వామి, జంగపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- స్వీట్లు, కేక్‌లకు పెరిగిన గిరాకీ
- పోలీసు నిబంధనలతో నిరాశకు గురైన యువత



రామకృష్ణాపూర్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న కేకులు

రామకృష్ణాపూర్: డిసెంబర్31 : సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతమైన రామకృష్ణాపూర్‌లో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పెద్ద ఎత్తున కేక్, స్వీట్ల కోనుగోళ్లు ఊపందుకున్నాయి. సింగరేణి ప్రాంతాలైన బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్,శ్రీరాంపూర్, జైపూర్ ప్రాంతాల్లో వేడుకలను పురస్కరించుకుని చిన్న పెద్ద తేడాలేకుండా ముందస్తు వేడుకలను నిర్వహించుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలో విజయ వ సంతాలు చోటు చేసుకోవాలని సంబరాలు జరుపుకున్నారు. కాగా ప్రభుత్వం కొత్త సంవత్సరంలో అవాంఛనీ సంఘటనలు చోటుచేసుకోకుడదని పోలీసులకు ఆదేశాలు జారీ చేయడంతో రాత్రి 8గంటల నుంచి ప్రత్యేక పెట్రోలింగ్‌తో తనీఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని పేర్కొనడంతో యువత పెద్ద ఎత్తున నిరాశకు గురైంది.

● **కోటపల్లి మండలంలో...**

కోటపలి: మండలంలో ముందస్తుగా కొత్త సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో సాయంత్రం నుంచే వేడుకలు ప్రారంభించగా మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, మోడల్ స్కూల్‌లో విద్యార్థులు వేడుకలు జరిపా రు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. రాబోయే కొత్త సంవత్సరంలో బాగా చదివి పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సూర్యదాస్, మోడల్‌స్కూల్‌ప్రిన్సిపల్ దాసరి రమేష్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమ పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న హెచ్‌ఎం

(Dwaraka) https://t.me/telugudailynews





365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు


చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!


1. గుర్రం
2. horse
3. घोड़ा



సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ





రంగులు వేయండి

పొడుపు కథలు

పళ్ళున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....


జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS


సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



బొమ్మ గీయండి



చుక్కలు కలపండి

(Dwaraka) https://t.me/telugudailynews



వాలీబాల్ ఆడుతున్న పోలీస్ క్రీడాకారులు

జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

- క్రీడల్లో గెలుపోటములు సహజం
- 13వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ జీవీఎస్ మూర్తి

మంచిర్యా రూరల్, డిసెంబర్ 31: క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ సత్తా చాటాలని తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టీఎస్ఎస్పీ) 13వ బెటాలియన్ కమాండెంట్ జీవీఎస్ మూర్తి అన్నారు. ఆదివారం హాజీపూర్ మండలంలోని గుడిపేటలో 13వ పోలీస్ బెటాలియన్‌లో ట్రేనింగ్ పోలీసులకు క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రణాళికా బద్ధంగా సాధన చేసి పథకాలు సాధించాలని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక పటుత్వంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని సూచించారు. వ్యాయామం, క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో బాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం ఎస్టీపీసీ ట్రేనింగ్ పోలీసులకు వాలీబాల్, షాట్‌పుట్, వంద, 400 మీటర్ల పరుగు పందెం పోటీలు జరిగాయి. గెలుపొందిన వారికి పోలీస్ బెటాలియన్ కమాండెంట్ జీవీఎస్ మూర్తి, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్‌రావు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు లెనిన్‌బాబు, ఆర్‌పీ సింగ్ సతీష్‌కుమార్, బెటాలియన్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



క్రీడల్లో గెలుపొందిన జట్టుతో కమాండెంట్ జీవీఎస్ మూర్తి

TATA TEA జెమిని

టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీ

ఆంధ్రజ్యోతి ABN

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 80కి పైగా కేంద్రాల్లో పోటీలు

ప్రతి కేంద్రంలో
మొదటి బహుమతి రూ. 5,000/-
రెండో బహుమతి రూ. 3,000/-
మూడో బహుమతి రూ. 2,000/-

బంపర్ బహుమతులు
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫైనల్ విజేతలకు
మొదటి బహుమతి రూ. 30,000 x 2
రెండో బహుమతి రూ.10,000 x 2
మూడో బహుమతి రూ. 5,000 x 4
★ ప్రతి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వారి నుంచి రాష్ట్రస్థాయి ఫైనలిస్టుల ఎంపిక
★ కర్ణాటక, తమిళనాడు విజేతలు ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఫైనల్స్‌లో పాల్గొనాలి.

తేది: జనవరి 6 శనివారం ఉ॥ 9-00 గంటలకు
నిర్మల్ జిల్లా - స్థలం: అయ్యప్ప స్వామి ఆలయం హరిహరక్షేత్రం, నిర్మల్
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9985411292, 9000191245
మంచిర్యాల జిల్లా - స్థలం: కార్మెల్ హై స్కూల్ జూనియర్ కళాశాల, పోలీస్‌స్టేషన్ సమీపంలో, మందమర్రి పట్టణం
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9573068665, 7981932048, 9441803151

తేది: జనవరి 7 ఆదివారం ఉ॥ 9-00 గంటలకు
ఆదిలాబాద్ జిల్లా - స్థలం: శ్రీ బాలాజీ విద్యా మందిర్ పాఠశాల దస్నాపూర్, ఆదిలాబాద్
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9985411289, 9666844247
కుమ్రం భీం జిల్లా - స్థలం: సాయిబాబా ఆలయ ప్రాంగణం, ఆసిఫాబాద్
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 99854 56906, 99854 44404, 94404 48014

TATA TEA GEMINI

స్పాన్సర్స్:
జోగు ప్రేమేందర్ జోగు ఫౌండేషన్ చైర్మన్, ఆదిలాబాద్ స్వచ్ఛంద సేవే జోగు ఫౌండేషన్ లక్ష్యం
హరిహరక్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి అల్లోల వినోదమ్మ, మురళీధర్ రెడ్డి మరియు ఆలయ గురుస్వామి చెనిగారపు చిన్నయ్య స్వామి, సామల వేణుగోపాల్ రెడ్డిలు.
ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి అందజేయువారు డాక్టర్ స్వరూపా రాణి హాస్పటల్, శ్రీకర్ మెడికల్‌స్టోర్స్ బెల్లంపల్లి చౌరస్తా, మంచిర్యాల.
సహాయత యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కౌటాల
శివానీ హీరో మోటార్స్ ఆసిఫాబాద్
కోట వెంకన్న- ఆసిఫాబాద్
అజ్మీరా శ్యాంనాయక్ జిల్లా రవాణ శాఖ అధికారి కుమ్రం భీం ఆసిఫాబాద్
హీనా ఇండస్ట్రీస్- కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ మిల్ ఆసిఫాబాద్

నిబంధనలు ☛ మహిళలు మాత్రమే పాల్గొనాలి. ☛ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. ☛ ముగ్గు, రంగులు ఎవరికి వారే తెచ్చుకోవాలి. ☛ ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం 2గంటలు.

Taste Partner
30 YEARS OF REAL TASTE
GOLD DROP
ప్రతీ వంటకాల అసలైన రుచిని అలాగే ఉంచుతుంది
అసలైన రుచులతో వేడుక చేసుకుందాం

Fashion Partner
Dig Sel COOL COTTONS fashionable inner wears
Gymvest, Briefs, Vest, Trunks,
Dig Sel COOL COTTONS selsia Sign of beauty
Panties, Slips, Leggings, Shorts.

Health Partner
కడుపు నొప్పి, గ్యాస్ ట్రబుల్, ఎసిడిటీకి దివ్య ఔషధం అమృతబిందు
కీళ్లనొప్పి, సంధి నొప్పి, వాతం నొప్పి, వెన్ను నొప్పులకు సరైన ఔషధం అమృతరత్న
Great India Heritage Marketing Corporation Pvt. Ltd. Bangalore
Phone: +91 80 28439444, +91 95358 46864, 87622 16000
Also available in Apollo Pharmacy MedPlus amazon.in

(Dwaraka) https://t.me/telugudailynews